PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు — శనివారం — 13-11-82 — సంపుటం: 69 — సంచిక: 220 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

నాణ్యమైన సిమెంటు
శ్రీ వెంకట రెడ్డి
సిమెంటు వెత్తి మిలాయిలు
కోఠి మరియు సిటీబస్ స్టేషన్, హైదరాబాద్
ఫోన్: 45229

నాగా భూమిలో కాల్పులు: పోలీసు మరణం

కోహిమా, నవంబరు 12:

నాగా భూమిలోని మోక్‌చుంగ్ పట్టణంలో వోంగ్ కెన్కాంపు పార్టీ కార్యాలయం ప్రజల ఆందోళనకు అడ్డుపడేయత్నం జరిగింది. ఆందోళనకారులు గాలిలోకి బాణాలు వేయగా ఒక కానిస్టేబుల్ మరణించాడు. ముగ్గురు గాయపడ్డారు. ఏ విధ్వంసకులో మరణించినదీ తెలియలేదు. అయితే ప్రత్యర్థి వర్గాలకి ప్రమాదకరమైన పూటాలు తగిలి బస్తీలో పుంగువమ్ పేటలో పడిపోయి పుంగువమ్ పేటలో పడిపోయి పుంగువమ్ పేటలో పడిపోయి

ఈ వారం ఆంధ్ర సచిత్ర వార పత్రిక చదవండి

టెలిఫోన్: 2875 తంతి: ఎక్సెంజర్ – నేషనల్ హైరోస్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — రహదార్లు మరియు భవనముల శాఖ

జాతీయ రహదారుల విభాగము – అనంతపురము.

వేలము నోటీసు నెం. 375/డి 1/79 – తేదీ 4-11-82

ముఖ్యమైన వంతెనలపై 1983-84 వ సంవత్సరములో రుసుము వసూలు నకై హక్కులను బహిరంగ వేలములో అమ్మకపు ప్రకటన

ఈ క్రింది పట్టికలో పేర్కొన ప్రదేశములు మరియు తేదీలలో కేంద్రప్రభుత్వము యొక్క జాతీయ రహదార్ల చట్టము నెం. 48/1956 జాతీయ రహదార్ల నవరణ చట్టము నం. 30/1977 మరియు 8.12.78న ప్రచురించిన భారతీయ రాజపత్రము (ప్రత్యేక అనుబంధము) రెండవభాగము, సబ్‌సెక్షన్ ఉపభాగము (వకారము) ఈ క్రింద కన్పరచిన వంతెనపై 1983-84 వ సంవత్సరములో 1.4.1983 నుండి 31.3.1984 వరకు రుసుము వసూలుచేసుకొను హక్కు బహిరంగ వేలములో అమ్మబడును. ఇందుకు సంబంధించిన వివరమైన షరతులను వసూలుచేయవలసిన రుసుముయొక్క వివరములను నిర్ణయ నిబంధనావళిని పొందదలచినచో రూ. 10.45 (అక్షరాలా పదిరూపాయల నలభై అయిదుపైసలు) ప్రభుత్వ ఖజానాలో క్రింద సంతకందారు ఖాతాకు "882 P.W. Remittances III Other to the credet of Executive Engineer N. H. Ananthapur." అను పద్దులో జమచేసి, పదరు చలానాను తమ దరఖాస్తునకు జతపర్చి క్రింద సంతకందారుకు పంపుకొనవలయును. షరతు వివరములు ఇత్యాది ఈ క్రింది పట్టికలో కన్పించిన తేదీనుండి పై విధముగా ఖరీదు చెల్లించిన వారికి యివ్వబడును. పై విధముగా ఖరీదు చెల్లించిన వారుగని వారి ధృవపత్రమును పొందిన ఏజంట్లుగని ఈ క్రింద సంతకందారుయొక్క కార్యాలయములో క్రింది పట్టికలో కన్పరచిన తేదీనుండి కార్యాలయము పనిచేయు వేళలందు పొందగల్గుదురు. షరతులు వివరములను ఎలాంటి సరిస్థితిలోను పోస్టుద్వారాగానీ, మరే యితర విధముగాగాని పంపము వీలు పడదు. ప్రభుత్వ ఖజానాలో చెల్లించిన రసీదులు తప్ప మరే విధముగాను పైషరతుల ఖరీదు ఒప్పబడదు.

షరతులు

(1) వేములో పాల్గొనదలచిన వారు ఈ క్రింది పట్టికలో కన్పరచిన మేరకు సాల్వెన్సీ సర్టిఫికెట్టు మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు వేము వేయు అదికారికి వేలం వేయుటకు ముందుకు దాఖలు పర్చవలెను. అందు వెంట ధరావత్తు సొమ్ము క్రింద రూ 20,000/–(ఇరుపదివేలు మాత్రం) బ్యాంకు డ్రాఫ్టు ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జాతీయ రహదారుల అంతపురం వారి ఖాతాకు చెల్లించవలెను. అంతకు ముందే జుయిచేసిన ధరావత్తు సొమ్మును ఎలాంటి సరిస్థితిలోను వాపసు కిత్తు సొమ్ము క్రింద జమచేసుకొనబడును. వేలంవేయు తదితరి ఏ కారణంచేతనైనా అదనపు వూచీతు సొమ్మును కోరిన యెడల వేలంలో గెలిచిందివారు సదరు అదనపు వూచీకత్తు సొమ్మును కూడా చెల్లించవలెయును. గెలుపొందని వారు తమ ధరావత్తు సొమ్ము వాపసుకొరకై వేలంచేయబడిన రోజు సాయంత్రం లోగా ధరఖాస్తు చేసుకొన్నయెడల సదరు ధరావత్తు సొమ్మును అదే రోజు సాయంత్రం లోగల వాపసు చేయబడును.

(2) వేములో పాల్గొనదలచిన వారు భారత జాతీయ రహదార్ల చట్టముయొక్క నిబంధనలకు నియమావళికి ప్రభుత్వం వారు కాలక్రమేణా జారీచేయు నియమ నిబంధనావళికి మరియు వేలం వేయు అదికారి సూచనా నిర్ణయములకు బద్ధులై వుండ వలెయును.

(3) వేములో గెలుపొందిన వారు ఈ క్రింది పట్టికలో కన్పరచిన వంతెన దగ్గరవగాక్రమే ప్రభుత్వము వారు నిర్ణయించిన రేట్లు మేరకు (సదరు రేట్లు పట్టికలో నయము నిబంధనావళిలో వున్నది) టోల్ వసూలు చేయుటకు.

(4) వేములో గెలుపొందినవారు కౌలు పత్రములోనున్న నిబంధనావళి మరియు ఈ విషయమై కాలక్రమేణా ప్రభుత్వము జారీయు నిబంధనలకు బద్ధులై వుండవలెను.

(5) వేములో గెలుపొందినవారు నాన్ జుడిషియల్ స్టాంపు పత్రము పైన కౌలు పత్రమును వ్రాయించి తమ ఖర్చుతో సదరు పత్రమును కౌలు ధృవపరచిన 15 దినములోగా రెండు వెలకు సరిపడు బడుగు మొత్తమును ప్రభుత్వమునకు జరుపుచేసి రిజిష్టరు వారియొద్ద రిజిస్టరు చేయించి యివ్వవలెను.

(6) అన్ని హక్కులు క్రింది వంతెనకందారుయందు భుక్తమైయున్నవి. ఎలాంటి ఉల్లంఘన జరిగినయెడల ధరావత్తు సొమ్ము కోల్పోదురు.

(7) వాహనములు రుసుము చెల్లించినపుడు అందుకోవలసిన రూలు నం. 6 (3) ప్రకారం ప్రింటుచేయబడిన రశీదు బాచేయవలెను. సదరు రశీదులు తమ ఖర్చుతో ప్రింటుచేయించి యిందుకు నియమించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే సంతకము చేయించి వుంచుకొనవలయును.

(8) రుసుము వసూలుచేయుటకుందు జాప్యము చేయకూడదు. వాహనముల రాకపోకలకు యిబ్బంది కలిగించకూడదు. ప్రజలకు యిబ్బంది కలిగించకూడదు. ఈ విషయమై కౌలుదారు తగు కట్టుదిట్టములు చేయవలయును.

(9) భారత జాతీయ రహదార్ల (సవరణ) చట్టం 1977 (1977 సంవత్సరపు చట్టం నెం 30) మరియు ఈ చట్టానికు అనుబంధముగా జారీకాబడిన నిబంధనల ప్రకారము ఈ క్రింద కన్పరచిన వాహనములకు రుసుము వసూలు చేయకూడదు.

కేంద్రప్రభుత్వపు వాహనములు, అన్ని భారతీయ రాష్ట్రప్రభుత్వముల వాహనములు భారత రాష్ట్రపతి, భారత ఉపరాష్ట్రపతి చెందిన వాహనములు కేంద్రప్రభుత్వము మరియు అన్ని రాష్ట్ర ప్రభుత్వముల యొక్క మంత్రుల వాహనములు, లోకసభ / రాజ్యసభ / రాష్ట్రవిధానసభలో కేబినెట్ మంత్రి హోదాగల్గిన వక్తల్ సర్దార్ల నాయకుల వాహనములు, గవర్నరు / లేఫ్ టినెంటు గవర్నరు / ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్లు / లోకసభ అసెంబ్లీ స్పీకర్లు / రాజ్యసభ విధానసభకు అధ్యక్షులు / అదిరహోదాలో మనదేశములో గౌరవనీయులైన ఇతర వ్యక్తులు / మన దేశములో వుండు ఇతరదేశముల రాయబారులు (సి డి సంతకములు కలవారు మాత్రం) రిక్షాలు వాహనములు అన్నివాహకములు వారి వాహనములు. అంబులెన్సు వాహనములు తపాలా వాహనములు. తంతి తపాలకు సంబంధించినవాహనములు.

10) వేలం వేయు అధికారి తాలూకాలకుగాని ఒప్పుకొనబడిన వేలం పాటను ధృవీకరించుటలో ప్రభుత్వము వారి యొక్కగాని, జాతీయ రహదార్ల విభాగమునకు చెందిన ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీర్ వారి యొక్కగాని, జాతీయ రహదార్ల విభాగమునకు చెందిన అనంతపురంలో వుండు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి యొక్కగాని నిర్ణయములు తుది నిర్ణయముగా భావించబడును.

(11) నియమ నిబంధనావళి గురించి దరఖాస్తులు వేలం రోజుకు రెండు రోజులు ముందుగా పాటుంకాకుండ 5 గం.ల వరకు అంగీకరించబడును. ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు.

(12) పామిడి మరియు కల్యాణ్ గ్రామముల ద్వారా వెళ్ళదలచిన వాహనములనుగాని ఎట్టి పరిస్థితులలోనూ ఆటంకపరచుటగాని ఆపవా పెన్నానదిపై కట్టిన వంతెన పైననే పోవలెనని బలవంతముగా దారి మళ్లించుట గాని చేయకూడదు.

అదే విధముగా పొగరూరు గ్రామము ద్వారా, పాత రహదారిపై వెళ్ళదలచిన వాహనములను కూడా ఆటంకపరచుట గాని, పులిమేరు వద్ద జాతీయ రహదారిలో క్రొత్తగా కట్టిన వంతెన వద్ద పోవలెనని బలవంతపరచు విధముగా వ్యవహరించుట గాని చేయకూడదు.

ఏ వాహనమునైనా పై గ్రామములో పోవుటగాని, ఏ ప్రభుత్వము శాఖగాని, లోకల్ బడీ అథవా గ్రామ పంచాయితీ గాని నిషేధించిన యెడల ఒప్పుకొన్న కౌలు సొమ్మును రెండింతల కౌలుదారు ప్రభుత్వమునకు చెల్లించవలెను. పై గ్రామముల ద్వారా పోవు వాహనములను కౌలుదారుగాని, మరెవరు గాని ఆటంకపరచుచున్న యెడల గాని, పై గ్రామముల ద్వారా వెళ్ళు పాత రహదారులను మరమ్మత్తుల కోసం మూసివేయబడినప్పుడు గాని పై నిబంధనలు వర్తించును. పై నిబంధనను అమలు పరచు లో వాహనములను నిలుపు కాల పరిమితి గూర్చి ఖరారు చేయు విషయంలో అనంతపురంలో వుండు జాతీయ రహదార్ల విభాగమునకు చెందిన రహదార్లు, భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి నిర్ణయమే తుది నిర్ణయముగుపన.

వేలం వివరముల పట్టిక

వరుస నెం.	వంతెన పేరు, ప్రదేశము యొక్క వివరములు	కావలసిన సాల్వెన్సీ	వేలం వేయు తేది	వేలం వేయు ప్రదేశము	ధరావత్తు సొమ్ము	నియమనిబంధనావళి లభించు తేది	వేలం వేయు అధికారి పేరు	ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
1	2	3	4	5	6	7	8	9
1)	బి.సి.సి. రోడ్‌లో కి.మీ. 323/10నుండి324/6 వరకుగల పెమిడి గ్రామం వద్ద పెన్నానదిపైవంతెన (కర్నూలు– బెంగుళూరు సెక్షన్) జాతీయ రహదారి – 7.	రూ. 100000	3.1.83 మధ్య. 3.00 గం.కు.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం, జాతీయ రహదార్ల విభాగం, రహదార్లు & భవనములశాఖ అనంతపురము.	రూ. 20000	20.12.82 నుండి 31.12.82	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జాతీయ రహదార్లవిభాగం రహదార్లు & భవనము శాఖ, అనంతపురం.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వేవర్ హైవేస్ డివిజన్, అనంతపురము.
2)	బి.సి.సి. రోడ్‌లో కి.మీ. 317/6 యందుగల పులిదొంగ వద్ద పెన్నానదిపైగల వంతెన (కర్నూలు–బెంగుళూరు సెక్షన్) జాతీయ రహదారి.	1,00,000	3-1-83 ఉదయం 10.00 గం లు.	–డిటో–	20000	–డిటో–	–డిటో–	–డిటో–

[సం] పి. యుగంధర్, బి.ఇ.
ఎగ్జిక్యూటివ్ యింజనీయారు,
రహదార్లు మరియు భవనముల శాఖ,
(జాతీయ రహదార్ల విభాగం) అనంతపురము.

DIPR No. 2055/Advt/C2/82

EDUCATIONAL

డైరెక్ట్ ఇంటర్ / డిగ్రీ / సి. టి. / Law/ B.Ed. / M.B.A./ D.B.M. రైల్వే సైన్స్ / టీచర్స్ ట్రెయినింగ్ కోర్సులకు పోస్టల్/ కోరల్ శిక్షణ. వివరములకై 50 పైసల పోస్టల్ స్టాంపు పంపండి. ఎస్. వి. ట్యుటోరియల్స్, గుంటూరు –6.

ఆల్ ఇండియా కోఆర్డినేటెడ్ రీసర్చి ప్రాజెక్టు ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్, సంగారెడ్డి నగర్, హైదరాబాదు–500659

ప్రకటన నెం. 2/82.– ఈ ప్రాజెక్టులో పనిచేయు మిస్ కుమారి ఆర్. యు. ఎస్. పరనా కుమారి, తాత్కాలిక టెక్నిషియన్ టి.II.3 (హెల్పర్ సైన్స్) పుద్యోగము నుండి తేది 29-5-1982 మధ్యాహ్నం నుండి తీసివేయబడినారని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

ప్రాజెక్టు డైరెక్టర్.
davp 958(2)/82

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇరిగేషన్ (ప్రాజెక్టు విభాగము) శాఖ
Tender Notice No. DB D6/2 Mct/82-83 dt. 19-10-82
సవరణ

ఆంధ్రపత్రిక హైదరాబాద్ ఎడిషన్ 3.11.82, విజయవాడ ఎడిషన్ 4.11.82 న ప్రకటించిన పై రిఫరెన్సుగల టెండరు నోటీసులో 10 వ లైనులో 6 మెట్రిక్ టన్నులు ఆనుటకు బదులు "6 మీటర్ టన్నులు" అనిన్నీ, 18వ లైనులో జతపర్చి పంపవలెను అను మాటలను "జతపర్చి ఈ కార్యాలయమునకు 20.11.82 నాడుగాని అంతకు ముందుగానిఅందులాగున పంపవలెను" అని సవరణ చేసుకొన గలరు.

సూపరింటెండింగ్ ఇంజనీర్, ఐ & పిడి,
మెకానికల్ సర్కిల్, టేకులపల్లి.

వేలం ప్రకటన

1. జవరిలాల్ కాంతిలాల్ జైన్, సన్ (బ్రోకర్, పి. బి. ఎల్. నెం. 4/68. పోస్టు ఆఫీసు రోడ్డు, రేణిగుంటవారి పద్ద కుదవ యుంచి, వాయిదా పోయిన నగలు, యితరములు తేది14.11.82 పగలు 10 గం.కు పోస్టు ఆఫీసు రోడ్డు, రేణిగుంటలో వారి అడ్రసు నందున్నూ.

2. జీవన్‌మల్ నవరత్‌మల్ జైన్, పి.బి. ఎల్. నెం.7, డోర్ నెం.3/672, నెహ్రూ వీధి, కాళహస్తివారివద్ద కుదవయుంచి, వాయిదాపోయిన నగలు, యితరములు తేది 13.11.82 వ పగలు 8గంటలకు పై అడ్రసువారి వద్దను,

3. జీనేంద్రసాన్ (బ్రోకర్, పి. బి. ఎల్. నెం. 20, కాళహస్తి, డోర్ నెం. 3/379, బజారువీధి, కాళహస్తి వారివద్ద కుదవవుంచి, వాయిదాపోయిననగలు, యితరములు రసీదునెం.1083మీదలు 7359 వరకు వద్దులు 27.11.82 పగలు 10 గంటలకు పైఅడ్రసు వారివద్ద నాచే బహిరంగ వేలము చేయబడును.

కె. ఎం. రామచంద్రయ్య చెట్టి,
గవర్నమెంట్ అప్రూవ్డ్ అక్షనర్,
17, బజారు వీధి, తిరుపతి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుసంవర్ధక శాఖ
పశువుల వేలము ప్రకటన

ఈ దిగువ కనబరచిన పశువులను తేది 28-11-1982 ఆదివారము ఉ. 10 గం. నుండి [illegible] పాటం (జనవాసి [illegible]) గ్రామములో బహిరంగముగా వేలము వేయ డమైనది.

1)	ముర్రా [illegible] గేదెలు	4
2)	ముర్రా జాతి పద్దులు	5
3)	ముర్రాజాతి దూడలు	4
4)	ముర్రాజాతి దున్నపోతులు	3
	మొత్తము పశువులు	16

సదరు వేములో పాల్గొనదలచినవారు రూ. 200-00 (రెండు వందల రూపాయలు) ధరావత్తు చెల్లించి వేములో పాల్గొనవలెను. వేములో గెలుపొందిన రికి వేలము ముగిసిన వెంటనే వారియొక్క ధరావత్తు వాపసు ఇవ్వబడును. వేములో గెలుపొందినవారు మొత్తం సొమ్ము మరియు అమ్మకం పన్ను 4% తో సహా చెల్లించి వారియొక్క పశువులను వెంటనే తీసుకొని పోవలెను. ఏ కారణం తెలుపకుండా వేలము రద్దు చేయుటకు గాని, ని వుదల చేయుటకు గాని హక్కు అసిస్టెంటు డైరెక్టర్ గారికి పూర్తి హక్కులు అన్నవి ఇతరత్రా సదరు పశువులు ఈ క్రింద కనబరిచిన వారి నుండి కార్యాలయం పనిచేయు వేళలలో తీసుకొనవచ్చును.

(సం) ఎం. డి. హైదర్ అలి,
అసిస్టెంటు డైరెక్టర్,
(పశు సంవర్ధక శాఖ)
పశు సంతతి పరిశోధక కేంద్రము,
ప్రభుత్వ పశువుల పారం పోస్టు
(వయా) ఎర్రగుంట్ల రు–518360
కర్నూలు జిల్లా, ఏ. పి.

DIPR No. 2063/Advt/C2/82

హైదరాబాద్ రేస్ ఎంపికలు

హైదరాబాద్ నవంబరు 12

మీటింగ్ పేరు శనివారం జరిగే రేసుల ఎంపికలు వివరాలు.

1వ రేసు-బేగంపేట స్టేక్-1600 మీ కాస్ 5 ఎ గం. 1.30.

1. ప్రిన్సెడుస్ (60) జలీల్ 4. 2. మోంట్ యూరిక్ (56స్వార్) బి 3 3. విజా (61) రహమాన్ 2. 4. ఫెడ్ లీ బిస్ (56) నవరి 1, 5. గోయా 46) జాన్ సన్ 5

2వ రేసు యంగ్ సర్ స్టేట్-1400 మీ–2 సంవత్సరాల మైడెన్

1. అలీ డి బెస్ట్ (55) ఎస్ బేగ్ 1. 2. డెక్కాన్ స్టార్ (56) జలీల్ 4 3. పాకో రెజుస్నె (55) మత్యూస్ 2. 4. టెమ్ కీపర్ (55) నిరాజుద్దీన్ 3. 5. సటన్ షెర్ (53స్వార్ మురాగ్ 6. 3వ రేసు లాకీఆఫ్ గ్రేడ్ హాండికాప్-1400 మీ కాస్ 3

1. రాకెట్ సన్ క్రూపో (60) యాకూబ్‌ఖాన్ 3 2. సతిస్ఫోర్డ్ (55స్వార్) బి 3. మాంటారోకింగ్ (56స్వార్) రహమాన్ 4 4. ప్రిన్స్ తిరాకి (56) ఎస్. బేగ్ 5. గిలెస్పి (59) లాకీన్స్.

4వ రేసు నవంబర్ స్టేట్ డివి జన్ 2-1400 మీ-కాస్ 4

1. పెయిరి పెన్సిల్ (60) నిజాముద్దీన్ 3 2. బెల్ట్ ప్యాడర్ (56) నిరాజుద్దీన్ 4 3. బ్రావోటాంగో (56స్వార్) యాకూబ్ ఖాన్ 2. 4. పెయిర్ పెమ్ (54) మురాగ్ 7. 5. షెర్లాక్ (56) దస్తగిర్ 6 6. కాంచీ (52స్వార్) పర్వీన్ 7. రీగల్ ఖాన్స్ (49స్వార్) లాకీన్స్ 6

5వ రేసు లక్కీ రాయల్ స్టేట్-1200 మీ-కాస్ 5 వి.

1. సిరామ్ (60) క్రిస్టన్ 3. 2. పిసమ్ కైవ్ (61) ఎస్. బేగ్ 1. 3. నిటసిలా (59) మత్యూస్ 2. 4. సెంటార్ (56స్వార్) పర్వీన్ 5. 5. లిటిల్ బెల్ (54స్వార్) యూసుఫ్‌ఖాన్ 7 6. మహమ్మాస్ పెట్ (51) ఎ. బి అహ్మద్ 4. 7. వజ్రపాం (51) షంషుద్దీన్ 6.

6వ రేసు-హైదరాబాద్ కప్. 1400 మీ-కాస్ 2

1. రెబెల్లియస్ (60) క్రిస్టన్ 4. 2. గ్రేట్ ఎక్స్‌పెక్టేషన్స్ (60) మత్యూస్ 2. 3. తిస్సన్ (59) కె అహ్మద్ 1. 4 బిరాక్ (59) ఎస్. బేగ్ 7. 10. 5. అడ్మిరల్ బూస్ (59) మురాగ్ 7. 6. స్వోరింగ్ ట్రోఫిస్ (55) బార్క్లే 8 7 ఫాస్ట్ ఫ్లవర్ (55) జలీల్ 3. 8 బుద్ధిరాజ్ (55) దస్తగిర్ 9 9 అడ్స్ అండ్ ఈవెన్స్ (55స్వార్) నిరంజుద్దీన్ 6 10 ఎడిలిస్ మన్ (47స్వార్) ఎస్ అహ్మద్ 5.

7వ రేసు-నవంబర్ స్టేట్ డివి జన్ 1-1400-క్లాస్ 4 1. ఎలిగెంట్ రాక్ (56) కిర్స్ 4 2. మోంట్ క్లిన్ (57స్వార్) పి. బి అహ్మద్ 6 3 రాయల్ నవెజన్ (55స్వార్) ఎస్. బేగ్ 2. 4. ఎడిటర్ (53స్వార్) జలీల్ 8 5 రాయల్ ప్రిన్స్ (57స్వార్) షుజుద్దీన్ 1. 6. ఫెయిర్ పిట్ (2 దస్తగిర్ 7 7. నెక్సస్ గిఫ్ (51స్వార్) లోంస్లే 8. స్వీట్ లర్ (45) లాకీన్స్.

డేస్ బెస్ట్–సిల్‌సిలా

జాక్ - బి–3 4, 5, 6 7 రేసులు
ట్రిబుల్–5, 6, 7 రేసులు
1 వ తేదీలా–4, 6, 7 రేసులు.

ఎంపికలు

1వ రేసు–1 బిరా 2 మోంట్ మునీక్ 2 వ రేసు–పిన్ రెబెల్ 2. పెమ్ కిపర్. 3 వ రేసు 1. ప్రిన్సలీరాక్ 2. పాకోరెకింగ్ 4వ రేసు–1 రీగలిఖాన్స్ 2. బ్రావోటాంగో 3. కాంచీ 5వ రేసు–1. నిటసిలా 2. సిమ్ఫెవ్.

6వ రేసు-1. బిరాక్ 2 రెబెలియన్ 3 స్వోరింగ్ బుద్ధిరాజ్ 7 వ రేసు–1. రాయల్ నవెజన్ 2 వలిటర్ 3. స్వీట్ లర్.

వెంకటస్వామి నియామకం పట్ల అంజయ్య హర్షం

హైదరాబాదు, నవంబరు 12.

పి. సి. సి (ఐ) అధ్యక్షులుగా శ్రీ జి. వెంకటస్వామిని నియమించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య హర్షం వ్యక్తంచేశారు. శ్రీ వెంకటస్వామి ఎంతో కార్మిక వాయకులు. హరిజన కులానికి చెందిన వారిన్నారు. తాము పూర్తిసహకారం ఇస్తామని అన్నారు. తమను కలవమన్నారు. శ్రీ వెంకటస్వామికి శ్రీ అంజయ్య హామీ ఇచ్చారు.

ఆలూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం

ఆలూరు, నవంబరు, 12.

కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ రాం భూపాల్ చౌదరి ఇక్కడి పార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎం శ్రీ పాపయ్య బోధన స్వాగతం పలికారు. కాలూరు తెలుగుదేశం అధ్యక్షుడుగా శ్రీ బలరామను కార్యకర్తలందరు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు సమావేశానికి హాజరైనారు. శ్రీ సదస్సు అనంతరం వందన సమర్పణ చేశారు.

బెర్లిన్, నవంబరు 12.

ఎస్సెన్‌లోని ఒక కారులో పెట్టిన బాంబు పేలి ఒక పోలీసు అధికారి ఒక పౌరుడు మరణించారు. ఇక్కడ రెడ్ ఆర్మీ చేసిన పనేనని అనుమానిస్తున్నారు.

రాజధాని వార్తలు

తెలుగుదేశం నల్లకుంట శాఖ

తెలుగు దేశం నల్లకుంట వారు శాఖ సభ్యులు శ్రీ జె. పరశురాం అధ్యక్షతన సమావేశమై నల్లకుంట వార్డు ఎన్. టి. ఆర్. యువ సేనకు ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: పిలా శ్రీధర్ ఉపాధ్యక్షులు: డి. శంకరి, కార్యదర్శి: ఎ. శ్రీనివాసరావు కోశాధికారి: జి. రామచంద్రన్.

సమావేశానంతరం నల్లకుంట తెలుగుదేశంఅధ్యక్షులు శ్రీ జె. పరశురాం రావు విలేకరులతో మాట్లాడారు. తెలుగు యువ టి ఆర్. యువసేన (నిర్మాణపు అధ్యక్షులు శ్రీ. పిలా శ్రీధరి తమ శాఖ ఉపాధ్యక్షులు ఆర్. కామేశ్వరరావు, కోశాధికారి కోటా దయామోళి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి ఎ. శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

గంధావిష్కరణ

మెహదీపట్నం. పవిత్రాత్మ్యదర్శన సంస్థ ఆధ్వర్యంలో క్రీస్తోత్సవం సందర్భంగా నెల రోజుల నుండి జరుగుతున్న ప్రార్థనా కార్యక్రమాలు శ్రీ కె. పున్నయ్య అధ్యక్షతన జరిగాయి. సంస్థ అధ్యక్షులు రచయిత శ్రీ మోక్షగుండం సుబ్బన్న రచించిన క్రీస్తు సందేశము "మారుతున్న సమాజం-సహకారం" గ్రంథాన్ని శ్రీమతి మార్గరెట్ మేరీ సుధ ఆవిష్కరించారు. పరిమళ తిరుమల తిమ్మ అధిక్షణాభావం నుండి బయట పడవలసిన అగత్యం ఎంతైనా ఉంది. శ్రీ గొరుసుచిన నాడే దేశం బాగుపడేదని లెక్కలు అవసరమన్నారు.

శ్రీమతి మాలతి మల్లమ్మ స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీమతి వాసిరెడ్డి కాంతారావు నివేదిక చదివారు. ఎదో సమస్యలు సమస్యలు కాదు. సమస్యలు సమస్యలు కాదు. దాంపత్య జీవితం సమస్యలు సెక్సు సమస్యలయితే గా సంస్థ విద్యాలోపాన్ని తరలించి నిర్వహిస్తుంది అనే తెలిపారు

శ్రీమతి లక్ష్మి రమణ గ్రంథం గురించి ప్రసంగించారు.

సభలో రచయిత శ్రీమతి పేరుల శివరామప్రసాద్ ప్రయోజనాన్ని గురించి వివరించారు.

శ్రీమతి ఆచంట జానకి అధ్యక్షులు శ్రీ రాం భూపాల్ చౌదరి ఇక్కడి పార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎం శ్రీ పాపయ్య బోధన స్వాగతం పలికారు. కాలూరు తెలుగుదేశం అధ్యక్షుడుగా శ్రీ బలరామను కార్యకర్తలందరు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు సమావేశానికి హాజరైనారు. శ్రీ సదస్సు అనంతరం వందన సమర్పణ చేశారు.

కాళ్లకూరి గోపాలకృష్ణమూర్తి మృతి

మద్రాసు, నవంబరు 12

శ్రీ కాళ్లకూరి గోపాలకృష్ణమూర్తి ఇటీవల ఇక్కడి పరిపోయారు. ఆయన కొద్దికాలంగా అస్వస్థతగా వున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమార్తె వున్నారు.

తాండూరు మునిసిపాలిటీ బి. జె. పి. వశం

హైదరాబాదు, నవంబరు 12.

తాండూరు మునిసిపాలిటీ చైర్మన్‌గా భారతీయజనతా పార్టీ అభ్యర్థి శ్రీ సత్తయ్య గారు ఎన్నికైనారు.

20 మంది కౌన్సిలరుగల మునిసిపాలిటీలో శ్రీ సత్తయ్యకు 11 మంది అనుకూలంగా ఓటు వేశారు.

గత నెలలో అవిశ్వాసతీర్మానంపై ముగ్గురున్న చైర్మన్ పదవి కోల్పోయారు.

ఆలూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం

ఆలూరు, నవంబరు, 12.

కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ రాం భూపాల్ చౌదరి ఇక్కడి పార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎం శ్రీ పాపయ్య బోధన స్వాగతం పలికారు. కాలూరు తెలుగుదేశం అధ్యక్షుడుగా శ్రీ బలరామను కార్యకర్తలందరు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు సమావేశానికి హాజరైనారు. శ్రీ సదస్సు అనంతరం వందన సమర్పణ చేశారు.

వాసు.

టీవీలో కరోజా

సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ మృతికి సంబంధించి టెలివిజన్ కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి.

బంపర్ కానుక!



30 రోజులు ఉచితంగా ట్రయల్. ఆధునాతనమైన మేనరీ "వైఫై" టింక్స్ (జపాన్ మోడల్) 2బ్యాండ్ ఆల్ వర్ల్డ్ (లాంగ్‌వేవ్ అందమైన రెడియో కేసు, రెడీ స్టాక్ ఫిక్ మరియు (షార్ట్‌వేవ్ క్లియర్ రిసెప్షన్ కొరకు) లతోపాటు పోర్టబుల్, క్యారింగ్ వగైరాలతో నేటి కేవలం రు.120లకే అభించును. అప్పర్స్ అనవరంలేదు. ఏ గ్రామంలోకి పట్టణాని పైనా వి పి పి. ద్వారా పంపబడును. 2 సంవత్సరాల గ్యారంటీ. ప్రతిపార్టులో డిపాజిట్ కానుకగలదు. ఏజెంట్లు కావలెను. నేడే మీ ఆర్డర్ పంపండి.

RAJA SALES (R-6)
Post Box No: 2136, Delhi-1 0007.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జి

స్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్

టెండరు నెం. EFF/82/3 గడువు తేదీ 6-12-82

ఈ క్రింద గల లిక్విడ్ ఎప్లుయంట్‌ను 10 యోండ్ల కాలం రన్నింగు కాంట్రాక్టు పై అమ్మకమునకు గానూ టెండరు నెంబరు స్పష్టంగా వ్రాయబడిన సీలు వేసిన టెండర్లు డి ఇ (ఎ), ఎస్ ఎస్ పి, ఇసిఎల్ పోస్టు, హైదరాబాదు–500 762 వారిచే కోరబడుచున్నవి.

సోడియం నైట్రేట్ సొల్యూషన్: పరిమాణం సంవత్సరానికి 1800 KL: కాన్సెంట్రేషన్ 12%

పైన చూపిన కాన్సెంట్రేషన్ సూచనకు మాత్రమే తెలియపర్చబడింది. ఈ కాన్సెంట్రేషన్ యందు హెచ్చుతగ్గులు వుండవచ్చును. తెలిపిన పరిమాణం కూడా సుమారుగా తెలుపబడింది. ఇది కాంట్రాక్టు కాలంలో పెరుగవచ్చును. కాన్సెంట్రేషన్ మరియు పరిమాణాలలో హెచ్చుతగ్గులకు తగిన విధంగా ఖరీదులో సర్దుబాటు చేయబడును. ఎస్ ఎస్ పి డెలివరీ పాయింట్ నుండి తమ స్వంత ఖర్చుతో పైప్ లైన్ వేసి, డెలివరీ తీసుకొనుటకు ఏర్పాటు చేసుకొనే వ్యక్తులకు ప్రాధాన్యత యివ్వబడును. డెలివరీ యిచ్చే పరిమాణం డెలివరీ పాయింటు వద్ద ఫ్లోమీటరు చేయబడును. రూ. 5/– విలువగల టెండరు డాక్యుమెంట్లను సీడ్ పోస్టాఫీసు, హైదరాబాదు / సికింద్రాబాదు వద్ద చెల్లించబడునట్లు ఇండియన్ పోస్టల్ ఆర్డర్ పంపి, అకౌంట్సు ఆఫీసర్, ఎస్ ఎస్ పి, కాస్టింగ్ & కమర్షియల్ సెక్షన్, బి బి టి పి బిల్డింగ్సు, 2వ అంతస్తు, ఇసిఐఎల్ పోస్టు, హైదరాబాదు వారి నుండి తేది 27-11-1982 వరకు పొందవచ్చును. వీరైనా లేదా అన్ని టెండర్లనూ ఏ కారణం తెలుపకనవసరం లేకుండా అంగీకరించుటకు లేదా తిరస్కరించు అధికారం రిజర్వ్ చేసుకొనబడింది. ఈ రంగంలో అనుభవం గలవారు మరియు సదరు పని నిర్వహిస్తున్న వారు మాత్రమే కోట్ చేయవలెను. davp 645(308)/82

VISAKHAPATNAM STEEL PROJECT
(A GOVT. OF INDIA UNDERTAKING)
APSRTC COMPLEX
VISAKHAPATNAM-530 020
ANDHRA PRADESH
CABLE: UBEAM TELEX No. 0495—334 284

టాక్సీ యజమానులకు గమనిక!

విశాఖపట్నం సిటీ లోపల మరియు విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు పైటు మధ్

భారీ నీటి పారుదల ప్రాజెక్టులను కేంద్రం తీసుకొనకపోతే రాష్ట్రానికి గడ్డు స్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 12: రాష్ట్రంలోని భారీ నీటి పారుదల ప్రాజెక్టులను కొన్నిటినైనా కేంద్రం తీసుకొనక పోతే రాష్ట్రానికి గడ్డు పరిస్థితి ఏర్పడుతుందని ఇక్కడ జరిగిన నీటిపారుదల శాఖ ప్రాంతీయ సమావేశం హెచ్చరిక చేసింది.

మధ్యతరహా, మైనర్ ఇరిగేషన్ పథకాలను సమీక్షించేందుకు హైదరాబాదు, కడపల్లో జరిగిన సమావేశాల అనంతరం గురువారం నాడు ఇక్కడ మూడవ ప్రాంతీయ సమావేశం జరిగింది.

రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శ్రీ నటరాజన్ అధ్యక్షత వహించారు. ప్రపంచ బ్యాంకు సహాయంతో మైనర్ ఇరిగేషన్ పథకాలను అమలు చేసేందుకు పథకం రూపొందించి బడింది వెల్లడించారు.

కరువు పీడిత ప్రాంతాల్లో మైనర్ ఇరిగేషన్ పథకాలకు రు. 10 కోట్లు, మొత్తం ఇరిగేషన్ పథకాలకు రు. 21 కోట్లు నిధులు విడుదల కాగలవని ఆశించబడుతున్నదని దుర్భిక్ష పీడిత ప్రాంతాల్లో మైనర్ ఇరిగేషన్ పథకాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు.

మైనర్ ఇరిగేషన్ పథకాల విషయంలో క్రమమైన పరిశోధన జరగాలని, ముఖ్యంగా బలహీన వర్గాల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఆయన సూచించారు.

శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతాల్లో భూమి సేకరణ, ధరల నిర్ణయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు.

ప్రణాళిక కేటాయింపులను సవరించడం జరుగుతున్నదని, భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల కేటాయింపులో తీవ్రంగా కోత పడే సూచనలు ఉన్నాయిలని ఆయన చెప్పారు. దీనివల్ల ఇరిగేషన్ శాఖ దెబ్బతిని, ఉపాధి అవకాశాలు కూడా తగ్గే ప్రమాదం ఉన్నదని ఆయన సూచించారు. అయితే మైనర్ ఇరిగేషన్ పథకాల్లో మాత్రం కోత ఉండదని ఆయన అన్నారు.

ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజారావు మాట్లాడుతూ ఆరవ ప్రణాళిక కాలానికి మొత్తం రు. 811 కోట్లు కేటాయించబడి వున్నదని, గడచిన ఐదు ప్రణాళికల మొత్తం కేటాయింపు రు. 730 కోట్లు మాత్రమేనని అన్నారు.

ఈ ఏడాది రు. 150 కోట్లు కేటాయింపు ఉండగా, వచ్చే రెండేళ్లలో ఈ కేటాయింపు రు. 170—180 కోట్లు వరకు పెరగ గలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

సిద్ధాన్ధ్ర ప్రాజెక్టు పథకం వంటి నీటి పారుదల కార్యక్రమాలు తీసుకుంటున్నట్లు ఆయన ఇరిగేషన్ కేటాయింపు తగ్గే సూచనలు కన్పిస్తున్నాయని, అలాగే డెల్టా, డెయిరీనిర్వహణకోసం కూడా నిధుల కేటాయింపు చాలదం కేదని శ్రీ రాజారావు అన్నారు.

మైనర్ ఇరిగేషన్ పథకాలు కొన్ని పథకమవుతున్నాయని, ఈ ఏడాది మొదట్లో రు. 7 కోట్లు కేటాయించారని మరో రు. 5 కోట్లు కేటాయించబడ్డ అని కాశాలు ఉన్నాయని ప్రస్తుతం చేతిలో ఉన్న మైనర్ ఇరిగేషన్ పథకాలన్నిటినీ వచ్చే జూన్‌లోగా పూర్తి చేసి తీరాలని ఆయన చెప్పారు. సీనియర్ ఇంజనీరు కృష్ణంగా పరిశీలన లు జరుపుతూ వుండాలని ఆయన కోరారు.

ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీ ఎం. ఎల్. స్వామి మాట్లాడుతూ, ఇరిగేషన్‌కాక ప్రతిస్పర్థగల పథకాల్లో కాలంలోను దెబ్బ తింటూ వచ్చిందని క్రమ క్రమణ అత్యవసరమని, ఈ శాఖలో ఉన్న వారు ప్రజలకు జవాబుదారీ కావల్సి ఉంటుందనేది విస్మరించకూడని అన్నారు.

సీమెంటు దుర్వినియోగం పెద్ద సమస్య అయిందని, గత ఐదు మాసాలుగా దీనివల్ల కొంత వరకు మెరుగు పరచడం జరిగిందని ఆయన చెప్పారు.

సాగర్ కాలువకు క్రింద పెక్కు అంచు వల్పల్ కూలిపోయాయని ప్రస్తావిస్తూ, అక్కడి రైతాంగం పరిస్థితి చూస్తే కండ్ల వెంట నీళ్లు వస్తాయని ఆయన అన్నారు.

సమస్యల విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలని శ్రీ స్వామి కోరారు.

వాగార్ కాలువకు సంబంధించి ఆయన ప్రస్తావిస్తూ, అక్కడి రైతాంగం పరిస్థితి చూస్తే కండ్ల వెంట నీళ్లు వస్తాయని ఆయన అన్నారు.

సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

83—84లో రు. 268 కోట్లు ఖర్చు కాగా, రు. 100 కోట్లకు తగ్గించి పనే సూచనలు కన్పిస్తున్నాయని, కనీసం రు. 150 కోట్లయినా కేటాయించబడితే రాష్ట్ర ప్రభుత్వం మాదాలని ఆయన సూచించారు.

నాగార్జునసాగర్, ఏలేరు, శ్రీరామ సాగర్ మున్నగు భారీ ప్రాజెక్టులను కేంద్రం తీసుకొన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా ప్రయత్నించాలని ఆయన కోరారు.

భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు సమాధానమిస్తూ, పరిశోధన సక్రమంగా జరిగితే వస్తుందే పథకాలు నిజమయినంతం అవుతాయని, అలాగే సక్రమంగా నిర్మాణం, నాణ్యతగల నిర్మాణం జరిగేట్లు చూడాలని ఇంజనీర్లను హెచ్చరించారు.

కొత్తగా త్రవ్విన కాలువలు మొదట్లో పరదలకే గండ్లు పడుతున్నవంటర్నాలనుఆయన గుర్తు చేశారు.

సక్రమంగా వ్యయపరచవచ్చుడు హెచ్చు ప్రభుత్వం ఎందుకు అన్న ప్రశ్న ఉదయిస్తున్నదని, తగిన నిధులు రాకపోతే ఏంచెయ్యాలనేది ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

భారీ పథకాలను కేంద్రం తీసుకోనేలా చేయడానికి కృషి జరుగుతున్నదని మంత్రి చెప్పడించారు.

శ్రీశైలం ఖిడి, ఎడమ కాల్వలు, పోలవరం పాడు రెండవదశ, పులిచింతల, పోలవరం భారీ ప్రాజెక్టులు కేంద్రం తీసుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఉన్న నిధులు సద్వినియోగం అయ్యేటట్లు చూడాలని ఆయన కోరారు.

డెల్టా నిర్వహణా క్రింద ఇచ్చే ఎకరాకు తడి 10లు మొత్తాన్ని రు. 20లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే ఉత్తర్వులు చేయబడతాయని ఆయన సూచించారు.

పెన్న డెల్టాలో కాలువలు పూడికపోయాయని, వాటికి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు.

70 సర్కిళ్లు ఉన్నాయని, వాటిని క్రమబద్ధం చేయాల్సి ఉన్నదని పీఠాధిపతిగా ఈ కార్యక్రమం జరగాలని శ్రీ చనుమోలు చెప్పారు.

మైనర్ ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ పి. వీరప్ప మాట్లాడుతూ, ఇరిగేషన్ శాఖకు దాదాపుగా దుమ్మెత్తిపోశారు.

ఉపాధి అవకాశాలను అధికంగా సృష్టిగా మైనర్ ఇరిగేషన్ పథకాలను అమలు చేయాలని ఆయన అన్నారు.

సర్కిళ్ల ఏర్పాటును క్రమబద్ధంచేయాలని, అనవసరమైన పరికరాలను గుట్టలుగా పోసి అవసరమైన వాటిని తీసుకోవడంలేదని, ఇదంతా చూస్తే ఏదో "గోల్ మాల్" జరిగిందని అనిపిస్తున్నదని మంత్రి అన్నారు.

డిజైన్‌లో లోపాలు ఉంటున్నాయనిపిస్తున్నాయి చాలా కొట్టుకుపోయాయని, కారణం అడిగితే ఏదో అసంబద్ధమైన సంజాయిషీలు చెప్తూ ఉంటారని ఆయన అన్నారు.

అంచనాలు కూడా విపరీతంగాపెరిగిపోతూ ఉన్నాయని, మొదట రు.10లక్షల అంచనా వేసింది ఆమాంతం రు.25 లక్షలకు ఎందుకు పెరిగిపోతుందో అర్థం కాదని మంత్రి అన్నారు.

పూట చెరువుల పథకంకూడా సక్రమంగా అమలు జరగడం లేదని, అవసరమైనచోట్ల గాక, అవసరమైనచోట్ల తీసుకొన్న సందర్భాలు కూడా ఉన్నాయని శ్రీవీరప్పఅంటూ, వీటన్నిటిని దృష్టిలోపెట్టుకొని సవరించవలసి ఉంటుందని అన్నారు.

పాలు, పాలపొడి డబ్బాల ప్రకటనల నిషేధానికి చట్టం

న్యూఢిల్లీ, నవంబర్ 12: శిశువు పాలానికి ప్రత్యామ్నాయంగా పనిచేసే ఆహారం (బేబీఫుడ్) ప్రకటనలను నిషేధించేందుకు కేంద్ర చట్టం ఒకటి తయారవుతోంది. సంయుక్త కార్మిక శాఖ ఇలాంటి బిల్లు ఒకటి దానిని తూర్పారబడుతోంది. దానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం లభించాక పార్లమెంటులో ప్రవేశపెడ్తారు.

గ్రామీణ పాలాన్ని ప్రోత్సహించే కార్యక్రమం నమస్కరించిన విదేశీ, దానిపై వ్యవస్థాపించి వంద్వలు వెల్లడించిన అభిప్రాయాలు ఆధారంగా ఈ బిల్లు తయారవుతుందని సంయుక్త కార్మిక శాఖ కార్యదర్శి శ్రీ మీర్ నస్రుల్లా తెలియచేశారు.

రాష్ట్రాల ప్రభుత్వాలు, కలెక్టరుల అభిప్రాయాలు కూడా దీనిపై పేర్కొనడం జరిగింది.

ప్రపంచ ఆహార సంస్థ, యునిసెఫ్ కలిసి ఏర్పాటు చేసిన ఒక సమావేశం ఆమోదించిన తీర్మానం ఆధారంగా ఈ కార్యక్రమం 1979 లో ఏర్పాటైంది. దాని నివేదిక 1981 జూన్‌లో అందింది.

శిశు పాలానికి ప్రత్యామ్నాయం బేబీఫుడ్స్ అని అడ్వర్టైజ్ మెంటు చేయడం కూడా నిషేధించాలని ఆ బిల్లు నిర్దేశిస్తుందని, ఆయన అన్నారు. డాక్టర్లు ఈ బేబీఫుడ్సు శిశు పాలానికి ప్రత్యామ్నాయంగా పాడు చేయకుండా కొన్ని నిర్బంధాలు విధిస్తుండగా, దాక్టర్లకు కానుకల్ని ఇవ్వడంపై కూడా ఈ నిర్బంధాలు ఉంటాయని ఆయన విలేకరులకు చెప్పారు. అయితే పూర్తిగా బేబీఫుడ్స్ అమ్మకాలను నిషేధించడం తొందరపాటు చర్య కాగలదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

ఈ బిల్లు తీసుకురావడంలోని ప్రధాన లక్ష్యం పిల్లలకు తల్లులు పెట్టే పాలు బదులు శిశువుకు మేలు చేయనిదే అని ఆయన అన్నారు.

రష్యా చైనాలు ఏమనుకున్నా సి. పి. ఎం.కు బాధలేదు

మీరట్, నవంబరు 12: "మా దృష్టిలో చైనా "శత్రువుగా" అనీ రష్యా "రివిజనిస్టు" అనీ విమర్శించడం మేము లెక్కచేయం. మా పద్ధతిలో మేము పోరాడుతాం" అని సి. పి. ఐ (ఎం) ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్ నంబూద్రిపాద్ అన్నారు.

కిసాన్ నగర్ 24వ అఖిల భారత సమావేశం నందర్భంగా ఒక పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ, చైనా రష్యా లాకాలలో మాకు సమ్మతం లేదని జాతీయ సమైక్యతలోనే మాకు విశ్వాసం ఉందని ఆయన అన్నారు.

"ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మా కార్యక్రమాలపాలగురించి రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్‌కు వివరించినట్లు తరచు వినవస్తుంటాయి, బ్రెజ్నేవ్ మా హితైషిగా మేము భావించడం లేదని ఆయన అన్నారు. ఈ దేశంలోని కమ్యూనిస్టులే మాకు ఉపాధ్యాయులు. వారివంటి వచ్చే భావాలంటేనే మాకు విశ్వాసమని ఆయన అన్నారు.

సంకాబులో ఇటీవల ఎదురయిన సమస్యలు ఆగ్రాలోనే ఒక వర్గ కాంగ్రెస్ (ఐ) తో కలిసి నృత్యించడం వేసవి శ్రీ ఇ. ఎం. ఎస్ ఆరోపించారు.

తిరుపతి మునిసిపల్ కౌన్సిల్‌లో అధ్యక్ష ఉపాధ్యక్షులపై అవిశ్వాస ప్రకటన

తిరుపతి, నవంబరు 12

తిరుపతి పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. గురుస్వామిరెడ్డిపట్ల పురపాలకసంఘం కౌన్సిల్ అవిశ్వాస ప్రకటించింది. ఆయనపై ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానానికి అనుకూలంగా 24 ఓట్లు రాగా వ్యతిరేకంగా 8 ఓటు మాత్రమేవచ్చాయి.

తిరిగి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈ కౌన్సిల్ సమావేశం గంటలోపలే ముగిసింది. ఇదివరకటి కౌన్సిల్ సమావేశాలలోలాగా సభ్యుల కొట్లాటలు ప్రదర్శనకుండా విఘ్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎంతగా రెచ్చగొట్టినా సభ్యులంతా శాంతంగా కూర్చోడం విశేషం.

సమావేశానికి ముందు నుంచే మునిసిపల్ కార్యాలయం చుట్టూ పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు అయింది. కౌన్సిల్ సమావేశానికి హాలులో ప్రవేశించకముందు పోలీసులు వారు అయుధాలేమైనా తీసుకువెడుతున్నారేమోనని తనిఖీచేస్తే, ఆయుధాలుతారిపడ్డలేవని నిర్ధారించుకుని మరీ లోనికిపోనివ్వడం జరిగింది. అయితే కొందరు అసాధారణంగా పెద్ద మోతాదులో దిబ్బు తీసుకువచ్చినట్లు తనిఖీలో తేలింది.

మునిసిపల్ ఆఫీసు ప్రాంతం అంతటినీ పోలీసులు వలయంగా చుట్టుముట్టి అటువైపు వాహనాల రాకపోకలు సాగకుండా జాగ్రత్తపడ్డారు. మునిసిపల్ ఆఫీసు భవనాన్ని పోలీసులు ఆక్రమించారు.

అవిశ్వాసరాహిత్య తీర్మానం ద్వారా అధికారంనుంచి తప్పుకున్న మునిసిపల్ చైర్మన్‌లలో శ్రీ గురుస్వామిరెడ్డి బాలసుబ్రహ్మణ్యం, ఇతర ముగ్గురు చైర్మన్లపై అవిశ్వాసతీర్మానం తీసుకువచ్చింది ఈయనే. 16 సంవత్సరాలు మూడువిడతలుగా అధ్యక్ష పదవిలోఉన్న శ్రీ గురుస్వామిరెడ్డి అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొడం ఇదే మొదటిసారి. చిత్తూరు జిల్లాకలెక్టరు శ్రీ ఎ. కె. గోయల్ ఈ ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సీతారామయ్యపై కూడా మునిసిపల్ కౌన్సిల్ అవిశ్వాసం ప్రకటించింది. తీర్మానానికి అనుకూలంగా 24 ఓట్లు వచ్చాయి.

పట్టణంలో నగర పోలీసు చట్టం క్రింద నిన్న సాయంత్రమంచి రెండు రోజులపాటు ఊరేగింపులు, బహిరంగ సభలను నిషేధిస్తూ ఉత్తరువులు జారీ అయినాయి. ముందు అనుమతి లేకుండా వాటిని ఎవరూ జరపరాదు.

కరీంనగర్ జిల్లా సాహితీ సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కరీంనగర్, నవంబర్ 12:

రీడర్స్ క్లబ్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లిలో కరీంనగర్ జిల్లా స్థాయి సాహితీ సమావేశాలు ఆదివారం జరిగాయి. జిల్లా నలుమూలల నుండి ప్రముఖ కవులు, రచయితలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రారంభవంతంగా సామాజిక స్పృహతో స్థాపిత కవులను ప్రోత్సహించేందుకు 1983 నుండి ఏటా ఒక ఉత్తమకవితకు రు. 216 లు బహుమతి ఇవ్వాలని రీడర్స్ క్లబ్ నిర్ణయించింది.

ఇదివరకు జరిగిన కథా రచయితల సమావేశానికి శ్రీ ఆర్. కె. అధ్యక్షత వహించారు. "వర్తమాన కవితలలో తీవ్ర చిత్రణ" అనే అంశంపై ప్రసంగిస్తూ శ్రీ కాడిగిరి పోతరాజు నేడు వస్తున్న కథాసాహిత్యంలోని జీవిత చిత్రణలో గల దెవిధ్యాన్ని వివరించారు. ముఖ్య అతిథిగా శ్రీ జ్వాలాముఖి వచ్చారు.

శ్రీ అలిశెట్టి ప్రభాకర్ కవితా చిత్రకళా ప్రదర్శనను శ్రీ జయధీర్ తిరుమలరావు ప్రారంభించారు. నిష్పక్షపాత ప్రకటనకు అన్ని రకాల కళలను ఉపయోగించుకుంటున్నారు, కాని చిత్రకళను ఉపయోగించుకోవడం లేదు. అయితే కవిత, చిత్రకళని కలగలిపి శ్రీ ప్రభాకర్ ఈ మధ్య తన భావాల్ని ప్రదర్శిస్తున్నారని శ్రీ తిరుమలరావు అన్నారు.

సాయంత్రం జరిగిన కవిసమ్మేళనానికి శ్రీ శనివర్తి ముఖ్య అతిథిగా వచ్చారు. శ్రీ కిషం వెంకటేశం ప్రసంగిస్తూ, పాట, కవిత కవితకు పోటీ లేదు, పారిశ్రామిక వర్గానికి, కవిత మధ్యతరగతిలో చదువుకున్న వర్గానికి అందుతోందని అన్నారు. వివిధ కవితరాసే కవులు సూటిగా తమ భావాల్ని వ్యక్తం చెయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.

శ్రీ జ్వాలాముఖి ప్రసంగిస్తూ, వచనకవితకి దదివివిధ సేప్రజలు స్పందించేటట్లు చేయడం కష్టమని చెప్పారు. సోషలిస్టు దేశాల్లో వచన కవిత ఇంకా అన కర్థ వ్యాప్తి నెరవేరస్తోందని అన్నారు.

శ్రీ జస్వాలచందర్ స్వాగతం చెప్పారు.

శ్రీ కె. జగన్నాథం వందన సమర్పణ చేశారు.

భారతీయ బాలల దత్తత కేసు: సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ నవంబరు 12:

భారతీయ బాలలను విదేశీయులు దత్తు తీసుకోడానికి సంబంధించిన కేసులో తమను తాము జోక్యపరిచేందుకు కోరిన 8 సంస్థలను అనుమతించాలని, స్లేట్ మెమోల్ దాఖలుచేయమని సుప్రీంకోర్టు డివిజన్ బెంచికోరింది. ఈ సంస్థలకు ప్రభుత్వానికి నోటీసు జారీచేసింది.

ఈ సంస్థలలో ఒక అమెరికన్ సంస్థకూడా ఉంది.

ఈ కేసుకు సంబంధించిన విచారణ అక్టోబరు 27 లోగా కేంద్ర ప్రభుత్వాన్ని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని న్యాయమూర్తులు శ్రీ పి. ఎన్. భగవతి, శ్రీ అరస్. ఎస్. పాఠక్, శ్రీ ఎ. ఎన్. సేన్‌లతోకూడిన దివిజన్ బెంచి ఆదేశించింది.

సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ లక్ష్మీకాంత్ పాండే దాఖలుచేసిన దరఖాస్తుపై ఈ కేసు తుది విచారణను డిసెంబరు 13 కి న్యాయమూర్తులు వాయిదా వేశారు.

ఆఫ్రికాలోని భారత వాణిజ్య, పారిశ్రామిక సంస్థలపై సర్వే

అడిస్ అబాబా నవంబరు 12: సహారాకు దక్షిణంగా ఆఫ్రికాలో భారతీయుల వాణిజ్య, పారిశ్రామిక సంస్థలగురించి ఒక సమగ్ర సర్వే ఈ ప్రాంతంలోని భారతీయ ప్రతినిధుల సమావేశంలో జరుపుతారు.

వాడుగురోజులపాటు జరిగే ఈ భారతీయ ప్రతినిధుల సమావేశాన్ని యుధిధాంపదు వాణిజ్యమంత్రి శ్రీ పి. శివశంకర్ ప్రారంభిస్తారు.

భారతదేశం మొత్తం ఎగుమతులలో ఈ ప్రాంతదేశాలకు 19.20 శాతం వున్న వాణిజ్యం 3.1 శాతం; దిగుమతులలో 1.59 శాతమే అయినా ఈ దేశాలతో పెరుగుతున్న రాజకీయ, వాణిజ్య ఆర్థిక, సాంకేతిక సంబంధాలదృష్ట్యా ఈ సర్వేకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది.

ఆఫ్రికాదేశాలలో ఇంకా ఉపయోగంలోకి రాని విహాజనంవద అపారంగా ఉంది. భారతదేశం సంపాదించిన పారిశ్రామిక పాంతేకత సేవ్యాలు ఈ దేశాలకు తగినవిగా ఉన్నాయి. వాటిని వాడుకోడం చౌక అని ఇటీవల విదితమవుతూ వచ్చింది.

ప్రస్తుతానికి 11 ఆఫ్రికన్ దేశాలకే భారత్ వాణిజ్యం ఈ ప్రాంతంలో సరిమిలిమై ఉంది. అవి కెన్యా, టాంజానియా నైజీరియా, ఇథియోపియా, ఉగాండా జాంబియా, సోలాలీ, మారిషస్, ఘనా, సిలో రాలయోన్, సోమాలియా,

తెలుగు దేశంతో పొత్తుకు సి. పి. ఐ. సంసిద్ధత

రాజమండ్రి, నవంబరు 12: తెలుగుదేశంతోసహా ప్రగతిశీలమైన ఏ రాజకీయపక్షంతో అయినా సరే ఎన్నికలలో చేతులు కలపటానికైనా, సీట్ల పద్ధతిలోనైనా తమపార్టీకి ఎలాంటి అభ్యంతరమూ లేదని సి.పి.ఐ. ఆంధ్రా కార్యదర్శి శ్రీ పి. రాజేశ్వరరావు వివరించారు.

అయితే తమపార్టీ టి.డి.పి.తో ఎలాంటిపొత్తూ పెట్టుకోబోదని ఆయన ఇక్కడ జరిగిన ఒక విహారంగవద్దలో విలేకరులతో వ్యాఖ్యానించారు. టి.డి.పి. పదేపదే అర్. ఎస్. ఎస్. తోవలసే ఇందుకు కారణం అన్నారు.

హిందూమతంలోని మంచి విషయాలను హిందువులు ప్రచారంచేసుకుంటే తమ పార్టీకి ఎలాంటి అభ్యంతరంలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలలో కలిసిపోరాడటానికి ఉభయ కమ్యూనిస్టు పార్టీలూ అంగీకరించాయని ఆయన అన్నారు.

అయితే ఇతర ముఖ్యమైన ప్రధాన్యాలు అభ్యర్థులను ఖరారుచేయటానికి ప్రోత్సాహం ఇవ్వగలిగిన పక్షాలతో తమ పార్టీ ఎన్నికలకి సిద్ధం చేస్తున్నారని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

ఇందిరా కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాలకోసం అర్థరహిత ధోరణివల్ల సంక్షేమ పథకాలు మరింత సంక్షిప్తం అయి పేదలు మరింత పేదలు అవుతున్నారని ఆయన ఆరోపించారు.

సి.పి.ఐ., సి.పి.ఎం. కలయిక దాల శుభలక్షణమనీ, భవిష్యత్తులో తామవుతుందనీ సామ్యవాదశక్తులు అధికారంలోకి రావటానికి ఇది సంకేతమని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలలో కలిసిపోరాడటానికి ఉభయ కమ్యూనిస్టు పార్టీలూ అంగీకరించాయని ఆయన అన్నారు.

ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే 'హైద్రాబాద్ బజారు'లో మీ ప్రకటనలు ఇవ్వండి. రేటు తక్కువ - ఫలితం ఎక్కువ.

కార్పెట్స్ & ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJ BHAN & CO.
అమ్మకం మరియు కానుకలు
గుల్జార్ హౌస్, హైదరాబాద్. ఫోన్: 42714
ఆర్డరుపై GANESH & CO.
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్.
ఫోన్: 32861
గుల్జార్ హౌస్
ఫోన్: 41587

VIMAL
SAREES
Greet this festive season with brand new expressions of grace and elegance. Specially for Festival's.
COME TO VIMAL SHOWROOM
BOMBAY SWADESHI STORES LTD.
Air-conditioned
EXCLUSIVE VIMAL SHOWROOM
M.G. Road, Secunderabad. Ph: 72864

నేడు ఆఖరు రోజు
ఢిల్లీనుంచి వచ్చిన నిఖార్సయిన డయమండ్ నగల
ఎగ్జిబిషన్ మరియు అమ్మకం
(గ్యారంటీ మరియు స్వచ్ఛమైనవి)
అనేకరకాల వజ్రపుటుంగరాలు, చెవికమ్మలు, లాకెట్ (Pendant) ముక్కుపుడకలు, లాకెట్ (Pendant) సెట్స్ మరియు నెక్లెస్‌సెట్లు వగైరాలు అతి స్వల్ప ధరలకు లభించును.
హోటల్ బంజారా కమిటీ రూంలో
బంజారాహిల్స్ - హైదరాబాద్
వేళలు ఉ: 10 గం.నుంచి రా. 8 గం. వరకు
మీరుకొనే ప్రతి నగకూ గ్యారంటీ సర్టిఫికెట్ జారీచేయబడును
ఆర్గనైజర్లు:
రాజ్ సన్స్ జ్యూయలర్స్
కర్జోల్‌బాగ్, న్యూఢిల్లీ

హైదరాబాద్ బజార్
శ్రీ వెంకట రెడ్డి
సుభమైన నేతి మిఠాయిలు
కోఠి మరియు సిటీ బస్ స్టేషన్, హైదరాబాద్
Phone: 45229

ఆకర్షణీయమైన డిజైన్‌లలో, రంగులలో సరికొత్త స్టాకు నుండి ఎన్నుకోండి, రెమండ్స్ సూటింగ్స్, షర్టింగ్స్, గౌన్లకు చీరలు, బెడ్ షీట్స్, టువల్స్, డ్రెస్ మెటీరియల్స్, షర్ట్స్, జీన్స్ & పిల్లల దుస్తులు. ప్రింట్ శాంగ్ & షర్ట్ లెంగ్త్ కటింగ్‌పై 10% రిబేటు.
Chellarams
ABID ROAD, GUNFOUNDRY
HYDERABAD. PHONE: 221776

"దీపావళి" శుభాకాంక్షలు:
అనేక వెరైటీలలో
మీ పిల్లలకు కావలసిన దుస్తులకు
వేడి విచ్చేయండి:
ఆర్. జి. బుల్‌చంద్ & కం.
ఆబిడ్స్ (తిలక్‌రోడ్), హైదరాబాద్-500001
Phone: 223578

FREE AUTOMATIC IRON ON PURCHASE OF MERRITT sewing machines AT SINGER
EXCLUSIVE SHOW ROOM
SILVER HOME NEEDS
Lane opp osmania medical coll.
KOTHI HYDERABAD
(REPAIRING UNDER TAKEN)

SRM SOLVE YOUR WATER PROBLEMS INSIST
SRM
DOMESTIC MONOBLOCKS
గోపాల్ ఇంజనీరింగ్ ఏజెన్సీస్
4-2-104, పాత బోయిగూడ,
సికింద్రాబాదు-500 003.
ఫోన్: 821670

నేడే చివరి రోజు
హోండ్లూం హౌస్ వారి
20%
ప్రత్యేక రిబేటు
దీపావళి సందర్భంగా
3.11.82 నుండి 13.11.82 వరకు
ఇప్పుడే వచ్చిన స్టాకుల నుంచిఎన్నో రకాల వస్త్రాలను ఎన్నుకొండి
* సిల్కు మరియు సిల్కుచీరలు: బనారస్, కంజీపురం, ధర్మవరం, అరణి, పోచంపల్లి మరియు అన్ని ప్రాంతాలనుంచి ప్రింటెడ్ సిల్కుచీరలు
* కాటన్‌చీరలు: బనారస్, బెంగాలు, కోయంబత్తూరు, పోచంపల్లి, గుంటూరు, వెంకటగిరి మరియు గద్వాలు అన్ని ప్రాంతాల నుంచి ప్రింటెడ్ కాటన్ చీరలు
* ఫర్నిషింగ్స్, దుప్పట్లు, తివాసీలు.
* కాటన్ డ్రెస్ మెటీరియల్.
* ధోవతులు మరియు తువాళ్ళు
* రెడీమేడ్ వస్త్రాలు, పెద్దలకు, పిల్లలకు
* ఉన్ని తివాసీలు.
హోండ్లూం హౌస్
(సంపూర్ణ ఎర్ కండీషన్డ్)
మాచాని సోమప్ప భవనం గాంధీ భవనం ప్రక్కన
ముఖ్రంజాహిరోడ్డు నాంపల్లి, హైద్రాబాద్. ఫోన్: 50252
షోరూము తెరిచియుండు వేళలు
ఉ॥ 10 గం॥ నుంచి సా॥ 8 వరకు ఆదివారం శలవు

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. విశాఖయుజ బ. త్రయోదశి : శనివారం

1982వ సం. నవంబరు 13 శనివారం, బ. త్రయోదశి : సా. 7.21, చిత్రా : రా. 1.43, వర్జ్యం : ప. 9.17 మొదలు 10.56 వరకు.

1982వ సం. నవంబరు 14, ఆదివారం, బ. చతుర్దశి : సా. 7.46, స్వాతి : రా. 2.51, వర్జ్యం: ఉ. 7.35 మొదలు 9.15 వరకు.

ఒడలేయవి యొనరించిన వరవర యప్రియము తన మనంబునకగు దా
వొడులకు నవి పేయకునికి వరాయణము వరమ ధర్మపథములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. విశాఖయుజ బ. త్రయోదశి: శనివారం

ఎందుకు ఈ గొడవ ?

గోవా ఒక పోర్చుగల్ వలస ప్రాంతంగా ఉండి చివరికి భారతదేశంలో చేరటం వలన ఇక్కడ మిగతా రాష్ట్రాలలో అభివృద్ధి చెందినట్లుగా స్వాతంత్ర్యోద్యమం అభివృద్ధి చెందలేదంటారు. ఇక్కడ తలసరి ఆదాయం ఎక్కువ కిందే లెక్క. గోవాలో అధిక సంఖ్యాకులు మాటలాడే భాష కొంకణి కొంకణివారు కొందరు నేటి కర్ణాటకలో కొన్ని వందల సంవత్సరాల క్రితమే స్థిరపడిపోయారు. మహారాష్ట్రలో వారి సంఖ్యకి కొదువలేదు. కొంకణి భాష ఒక రకం మరాఠీయే అని కొందరు అనేవారు. కొంకణిని కొందరు కన్నడ లిపిలో, మరికొందరు దేవనాగరిలో, ఇంకా కొందరు రోమన్ లిపిలో రాయటంచేత ఈ భాషకి లిపి లేదనే మాట వినపడుతూ ఉంటుంది. గోవాలో ప్రజాభిప్రాయ సేకరణ జరుపగా అక్కడ పాఠశాలలలో మరాఠీ నేర్చుకొనాలనేవారి సంఖ్యే అధికం అని తేలింది. మరాఠీ నేర్చుకుంటే ఉద్యోగాలు దొరుకుతాయన్న ఉద్దేశంతోనే చాలా మంది ఆ భాష బడిలో చేర్చితీరాలనేవారు. గోవాని మహారాష్ట్రలో చేర్చాలని కొందరు, కర్ణాటకలో చేర్చాలని కొందరు అనేవారు. మరాఠీ నేర్చుకునేవారు అందరు ఉన్నప్పటికీ, గోవాలో మహారాష్ట్ర ఏకీకరణ సమితి ఒకటి ఉన్నప్పటికీ చివరికి ప్రజాభిప్రాయ సేకరణ గోవా వేరే రాష్ట్రంగా ఉండాలన్న నిర్ణయానికే దారితీసింది. ఇది జరిగి దాదాపు పదహారు సంవత్సరాలు కావస్తోంది. గోవాని చేర్చుకొనగలిగిన రాష్ట్రం ఏదయినా ఉంటే అది మహారాష్ట్రయే కాని కర్ణాటక కాదు. అటువంటప్పుడు గోవా నుంచి కన్నడంవారు పారిపోయి రావటం ఆశ్చర్యం కలిగించేట్లుగా ఉంటుంది. దీనికి కారణం ఏమిటో కూడా సరిగ్గా తెలియటంలేదు. గోవాలో కన్నడంవారికి ఏదయినా హాని జరిగితే దాని ప్రభావం కర్ణాటకలో ఉండే కొంకణివారి మీద ఉండి తీరుతుంది. ఇదంతా ఎవరికీ మంచిది కాదు. గోవా ప్రభుత్వంవారు తక్షణమే తగిన చర్యలు తీసుకుని అల్లరులని ఆపివెయ్యాలి. కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ గుండూరావు ఈ విషయంలో గోవా ముఖ్యమంత్రి శ్రీ రాణెకి సందేశం పంపారు. శ్రీ రాణె ఏమి సమాధానం ఇచ్చినప్పటికీ ఈ సమస్య అతి త్వరలో పరిష్కారం అయి గోవాలో కన్నడంవారెవరికీ ఎటువంటి భయమూ లేకుండా పోగలదని ఆశించాలి.

రు. 40 కోట్ల వినోదంపన్ను రాబట్టేందుకు యత్నం

కొవ్వూరు, నవంబరు 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు శ్రీ రాయల వేంకటేశ్వరులు కొవ్వూరు పురపాలక సంఘం పౌర సన్మానం చేసింది.

సభకు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. రామ్మూర్తి అధ్యక్షత వహించారు. మున్సిపల్ కమీషనరు శ్రీ పి. నారాయణమూర్తి స్వాగతం పలికారు.

శ్రీ అల్లూరి బాపిరాజు (యం.యల్.సి.) సభా ప్రారంభం చేసారు.

శ్రీ వేమన్న ప్రసంగిస్తూ "పురపాలక సంఘాల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చే నిమిత్తం ప్రభుత్వం మున్సిపల్ ఉద్యోగులకు ప్రభుత్వోద్యోగులుగా పరిగణించటానికి సుమారు 30 కోట్ల రూపాయలు వ్యయంచేయటానికి నిర్ణయించినదని కాని కొన్ని యూనిట్లు సుముఖత వ్యక్తం చేయకపోవటంతో ప్రభుత్వ నిర్ణయంలో జాప్యం జరుగుతోందని వివరించారు. మద్రాసు, కర్ణాటక, రాష్ట్రాలలో పోల్చిన మునిసిపాలిటీల ఆదాయం తక్కువ కావటంవలన, అత్యధిక వినోదపు పన్నురాబట్టటానికిశతాబ్ది 5వ లారీలున వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో సంప్రదించటంజరిగినదని, వారి నివేదిక త్వరలో వస్తుందని సినిమాహాల్ యజమానులతో కూడ ప్రభుత్వం నిర్వహించి సుమారు కోట్ల వరకు రాష్ట్రంలో వినోదపు పన్నును దాబట్టే ప్రయత్నంలో వున్నదని వివరించారు. ప్రజలు, అధికారుల మధ్య సహకారం వలన సూటికి ఎనభై రూపాయలు ప్రకటంగా భర్తుచేయగల్గినచో మున్సిపాలిటీలు అభివృద్ధి పథించగలవన్నారు. పరిసరాల అభివృద్ధి పథకం ఖర్చు పెట్టే వ్యయాన్ని 5 నుండి 9.5 కోట్ల రూపాయలకు హెచ్చించటం జరిగిందని విమర్శించారు. ఒక్క సారిగా అన్నిమున్సిపాలిటీలను అభివృద్ధి పర్చడం సాధ్యం కాదని, ప్రతి సంవత్సరానికి రెండు, మూడు మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రయత్నించేస్తున్నట్లు హైదరాబాద్ నగరానికి రు. 38 కోట్లు కేటాయించినట్లు తెల్పారు.

శ్రీ యం. వి. రమణ వందన సమర్పణ చేసారు. (కం)

చినపాండ్రాకలో కుటుంబ సంక్షేమ దినం

చినపాండ్రాక, నవంబరు 12: బంటుమిల్లి పంచాయితీ సమితి చినపాండ్రాక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కుటుంబసంక్షేమదినోత్సవం జరిగింది. ఈసందర్భముగా గ్రామాలలో గల సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు ఆరోగ్య కుటుంబ సంక్షేమసమన్వయరణ కిక్కడా శిబిరము నిర్వహించారు. ఈ శిబిరమున : డా. జి. వారగోపాల్ అధ్యక్షత వహించగా, డా. ఆర్. దివిజేంద్రనాథ్ శ్రీ జి. నాగేశ్వరరావు, శ్రీ సి. హెచ్. వి. శివరామకృష్ణారావు, శ్రీ యస్. వెంకటారావు, శ్రీ కె.నారాయణరావు శ్రీమతి జి. సత్యవతి వక్తలుగా ప్రసంగించారు. శ్రీమతి జి. నాగరత్నం చే వందన సమర్పణ చేశారు.

ఆక్టోబరునెలాఖరునకు చినపాండ్రాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో 420 కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల లక్ష్యమునుకాగా 628 శస్త్ర చికిత్సలు చేయించి లక్ష్యమును అధిగమించింది.

కాలేజీలలో అల్లర్ల తీరుతెన్నులు

నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైంది. లక్షలమంది విద్యార్థులు ఉత్తీర్ణులై ఉద్యోగములకొరకు ఉన్నత విద్యకొరకు ప్రయత్నాలుచేస్తుంటారు. ఐన్స్టీన్ తేనెపట్టుదగ్గర తేనెటీగలు ఎంత హడావుడిగా తిరుగుతుంటాయో, కళాశాల ఆవరణలో కూడా ప్రతి ఒక్కరు ఎదో కార్యభారం తమభుజాల మీదేవున్నట్లు హడావుడి పడుతున్నారు. విద్యార్థులు ఎంతోమంది వస్తుంటారు. పోతుంటారు. ఇటువంటి ఎన్నో వేలమంది విద్యార్థులకు ఆశ్రయమిచ్చినా అన్నట్లు కళాశాలమాత్రం ఎప్పటివలె నిశ్శబ్దంగా నిలబడి వుంది. కళాశాలలో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్కరి అనుభవం ఎదురవుతూవుంటుంది. కొంతమంది ప్రేమమైకములోపడి కొట్టుమిట్టాడుతుంటారు. మరికొంతమంది పోసుకోలుబుర్రతో కాలం గడుపుతుంటారు. ఈరకమైన వినయాలన్నీ కళాశాలఆవరణములో ఒకవిధమైన ఉత్సుకతను రేకెత్తిస్తుంటాయి. కళాశాల విద్యార్థులను కొంతమందిని కలుసుకొని వారి భావిజీవితముపై వారికిగలఆశలు, వారు సంపాదించినప్రజ్ఞ కళాశాల ఆవరణములో వారి అనుదినజీవితము మొదలగు వాటిగురించి విషయసేకరణ చేసినపుడు ఎన్నో ఆసక్తికరమైన విషయములు బయల్పడినవి. ఆ విషయములకు రూపకల్పనచేయగా ఈ వ్యాసం తయారయింది.

కళాశాల ఆవరణలో జరిగేఅలజడులనుగురించి చెప్పాలంటే అసలువాటికి ఇదమిత్థమైనకారణం ఏదీ కనబడదు విద్యార్థులు కేకేలూ, కేకలు సమ్మెలు... ఇవన్నీ ఎందుకుచేస్తున్నారో చేసేవారిలో చాలామందికితెలియదు. వారి సమస్యలకు మూలకారణంఎవరో సరిగ్గా అర్థంచేసుకోరు సాధారణంగా ఈ అలజడులను మూడువర్గాలుగా విభజించవచ్చు.

(1). విద్య సంబంధమైనవి
(2). రాజకీయ పరమైనవి
(3) ఆర్థిక పరమైనవి

విద్యా సంబంధమైన అలజడి కేవలం విద్యపై ఆసక్తిలేని విద్యార్థుల మూలంగా లేవనెత్తబడుతుంది. విద్యార్థులలో అధికశాతం విద్యనభ్యసించుటకంటె ఇతర కార్యక్రమములలోనే శ్రద్ధచూపిస్తారు. ఆలోచనా శక్తిని గ్రహణశక్తిని, స్వతస్సిద్ధమైన ఆలోచనా ప్రవంతిని విమర్శనాత్మకమైన ధోరణినిపెంపొందించు విషయములలో నిర్లక్ష్య ధోరణిని కనబరుస్తుంటారు ఇటువంటి విద్యార్థులకు ఆచార్యుడు బోధించు పాఠములు విన్నంత మాత్రమున వారి స్థితి మెరుగుపడదు. వారి ఆలోచనాశక్తి పూర్తిగా ఇతర విషయములపై కేంద్రీకరింపబడి యుండుట వలన విద్యపై ఆసక్తి ఉండిదు. ఏదో ఒక విషయముపై అలజడి లేవనెత్తి తద్వారా విద్యాబోధన నుండి తప్పించుకొనుటకు ప్రయత్నిస్తుంటారు.

రాజకీయపరమైన అలజడి ఆవరణములో తల ఎత్తుటకు ముఖ్యకారణము విద్యార్థులలో విచక్షణా శక్తి లోపించడమే. ఓ విద్యార్థి ఈ విషయమై మాట్లాడుతూ, నిరుద్యోగ సమస్య తీవ్రంగా వుండటం వల్లనే విద్యార్థులలో ఈ రకమైన అలజడి రేగుతుందని కొంతమంది అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు కాని ఇది సత్యదూరం. కేవలం ఆలోచనను తప్పుదారి పట్టించుట మాత్రమే. నిరుద్యోగ సమస్య తీవ్రంగా వున్నమాట వాస్తవమే. కాని అలజడి చేసినంత మాత్రాన అది సమసి పోదుగదా! కళాశాల ఆవరణలో తలఎత్తే అలజడులను తమ స్వార్థానికి ఉపయోగించే కొంత మంది రాజకీయనాయకులు వారి చేతుల్లో కీలుబొమ్మలైన విద్యార్థి నాయకుల ద్వారా అలజడులను తీవ్రతరం చేస్తున్నారు. ఎంత నిజాయితీ పరుడైన రాజకీయ నాయకుడైనా తన ధోరణిని తన అభిప్రాయములను తనకు సానుకూలమైన విషయములను విద్యార్థి అలజడుల నాధారము చేసికొని, నెరవేర్చుకొనుటకు తగినంత మంది అనుయాయులను సమకూర్చు కుంటాడు. రాజకీయ పక్షములోగాని, కళాశాల పున్నత కార్యవర్గములోని "ప్రముఖవ్యక్తులు" గాని ఈ అలజడులను సృష్టించుటలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు అని కూడా ఆ విద్యార్థి సంభాషణ సారాంశంలో తేలింది.

ఇకమిగిలింది ఆర్థికపరమైనఅలజడి ఆర్థికమైన లొసుగుగాట్ల మూలమున కూడా కళాశాల ఆవరణములో అలజడి పెరుగుతుంది. కళాశాలలో కిట్టబడనిసరుకును పెరుగుదల. ఫీజులు, ఉరవడులు. రవాణారుసుము పాత్యపుస్తకముల కొరత. నిత్యావసరవస్తువులధరల పెరుగుదల— ఇవన్నీ తల్లిదండ్రుల ఓపిక రక్షిపుబొట్టువరకు పీల్చి పిప్పిచేస్తున్నట్లు మనం దరం గమనిస్తూనేవున్నాము. తద్వారావిద్యార్థులు అవసరమైనవసరులను సమకూర్చుకొనలేక అశక్తులవడంతో ఈ అలజడులు ఉపరితలంపోసుకుంటున్నాయి.

ఈ పరిస్థితులన్నీ కలిసి విద్యార్థులను రాజకీయనాయకుల అభిప్రాయాలకు దాసోహమనిపిస్తున్నాయి. రాజకీయపక్షాలు తమ స్వప్రయోజనాలకు విద్యార్థుల బలహీనతలను ఆధారంగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు సరియైనబాధ్యతగలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులను క్రమశిక్షణలోనుంచి, వారిని సక్రమమైనమార్గములో నడిపించగలిగితే ఈ అలజడులు కొంతవరకు హద్దులో వుంటాయి.

విద్యార్థులుగూడ తమ బాధ్యతను గుర్తెరిగి, అన్నివిభాగములకు చెందిన విద్యార్థులు ఐకమత్యంతో అధికార పక్షపాతము అవినీతినిర్మూలనకు కృషి చేయాలిగాని. అనవసరమైన అలజడులను సృష్టించి ఆస్తినష్టం ప్రాణనష్టం సంభవించే పనులుచేసి, వారి భవితవ్యాన్ని అంధకారమయం చేసుకోవడం ఎమాత్రం సమంజసంకాదు.

—కె. ఇంద్రాణి రత్నాకర్

వా ఉత్తరాలు ఏమైనాయి ?

ఆర్యా, పెద్యూలు కులాలలో మాల మాదిగ కులాలు ప్రధానమైనవి. ముఖ్యంగా మాలలుకన్నా మాదిగ జనాభా ఎక్కువ. అయినా మాలవారు కన్నా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మాలవారు మాదిగవారుకన్న ఎంతో ముందడుగు వేస్తున్నారు ఇందుకు కారణం ఏమిటా అనిగమనించి నిర్లక్ష్యిస్తున్నారన్నది నగ్న సత్యం. అందుకే హైదరాబాద్‌లోని మాదిగలు తమకు సముచిత ప్రాతినిధ్యం కావాలని కోరుతున్నారు. మాల మాదిగల మధ్య పెరిగిపోతున్న తారతమ్యాలు గురించి శాసనసభలో కూడా ప్రస్తావించడం జరిగింది. అలాగే మాదిగ సంఘం యొక్క కార్యకర్తలు శాసనసభ శిక్షకు గురైయారు. ఇవన్ని దృష్టిలో వుంచుకొని వారిని అభినందిస్తూ ఇంకా మాదిగల గురించి వివరాలు తెలుసుకోవడం కోసం అరుంధతీ మహాసభా మాదిగ కాంగ్రెస్, మాదిగ సంఘం యొక్క ప్రముఖనాయకులకు ఉత్తరం వ్రాసాను. అందులో మా కర్నాటకలోని మాదిగల గురించి కూడా తెలియజేయడం జరిగింది. కాని వారినుంచి ఇంతవరకు ఎటువంటి జవాబు రాలేదు వారి చిరునామా సరైనదిగా లేకపోతే మళ్ళీనాకు చేరాలసిందే కాని అలా జరగలేదు బహుశా నా ఉత్తరాలు వారి నిర్లక్ష్యానికి గురైయాయి అనుకుంటున్నాను అందుకే ఈ పత్రికద్వారా వారిదృష్టికి తెస్తున్నాను. దీన్ని చూసినవారు నాతో ప్రత్యుత్తరాలు జరుపుతారని అశిస్తున్నాను

—కె. నాగన్న B.B.M., డా॥ అంబేద్కర్ రోడ్ రాయచూరు 584101. కర్నాటక.

డాక్టరుకు డాక్టరు

ఆర్యా, ది 30.9.82 నాటి ఆంధ్ర పత్రికలో శ్రీ చిరెడ్డి శ్రీరామిరెడ్డిగారి "డాక్టర్లకు డాక్టరు"- అనే లేఖ చదివిన తరువాత యీ లేఖ వ్రాయటం చర్వితి చర్వణమే అవుతుంది అయినా వ్రాయటం తప్పలేదు లోగడ పీరే 5.8.82 నాడు "సాయిసంకల్పశక్తి"- అనేలేఖ వ్రాశారు వారి లేఖను సమర్థిస్తూ 5.4.82 నాడు అదే మకుటంతో శ్రీ యామని సి వర్దంగారి లేఖ (వ. బెంగాల్) ప్రచురితమైంది. ఆ లేఖకు ఖండిస్తూ 11-6-82 నాటి పత్రికలో "సాయి సంకల్ప శక్తిపై సవాల్"- అనే లేఖద్వారా ఛాలెంజ్ చేశాను. మరల రామిరెడ్డిగారు సాయి భజన మొదలుపెట్టడం హాస్యాస్పదం.

- ఎం. ఏ సలాం. కె. టి. రోడ్, చిలకలూరిపేట. 522616

పుస్తకాల రేట్లు

ఆర్యా ఇటీవలనే మార్కెట్లలోకి వచ్చిన 8వ తరగతి పుస్తకాల రేట్లు అశాశాస్పదంగా వున్నాయి ఆర్. టి. సీ. రేట్లు పెంచి, తపాలా రేట్లుపెంచి. చివరికి పుస్తకాల రేట్లుకూడా పెంచితే ప్రజలు బ్రతకాలా? ఏమయిపోవాలి? 8వ తరగతి లెక్కలు టెస్ట్ ప్రింటెడ్ రేటు 15.00 రూ॥లు కాని దురాశ పడుతైన కొందరు వ్యాపారులు 20.00 రూపాయలకు అమ్ముతున్నారు. అదే విధంగా 8వ తరగతి సోషల్ టెస్ట్ ప్రింటెడ్ రేటు 9.00 కాని దుకాణదారులు అమ్ముతున్నారు 16.00 రూపాయలు. ప్రభుత్వం విద్యార్థులకు టెస్ట్ మీది రేట్లకే పుస్తకాలు సరఫరాలో అరాచకత్వాన్ని ప్రభుత్వాధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి టెస్ట్‌లమీది రేట్లకంటె ఎక్కువ ధరలకు అమ్మేవ్యాపారస్తులను శిక్షించాలి.

- యర్రగుంట్ల పాటి రమణమూర్తి అమ్రాజుగారి కుమార్తె

సతైనవల్లి (గుంటూరు)

ఎవరు దిక్కు

ఆర్యా ఒక బీద విద్యార్థి కంటి వైద్యానికు అవసరమైన "ప్రాణ రక్షణ మందు" మన రాష్ట్ర మంత్రి శ్రీ కోన ప్రభాకరరావుగారు విన్నవించగా మన ప్రధాని శ్రీమతి గాంధి పోవియెట్ రష్యానుండి తీసుకువచ్చి ఆ బీద విద్యార్థిని సకాలంలో ఆదుకొనినట్లు వార్త ప్రచురించబడినది

"ప్రాణ రక్షణ మందు" నేటి అదునికి సమాజములో అందరికి అందుబాటులో ఉంచవలసిన అతి ముఖ్యమైన వస్తువులలో ప్రధానమైనట్టిది ఇట్టి మందులు ఏ దేశములో ఉన్నప్పటికి బాధ్యతగల ప్రభుత్వము, నాయకులు దిగువపతి చేసుకొని ప్రజల అవసరాల నిమిత్తం అందుబాటులో ఉంచవలసి వారి కనీస ధర్మము.

ఒక్కరికొరకు ఒక రాష్ట్రమంత్రి పలుకుబడి ఉపయోగించి ప్రధాని దృష్టికి తేగలిగి ప్రధాన మంత్రిచేత ప్రయత్నము చేయించి మందు తెప్పించటము కొండను కదలించటము లాంటిది. ఒక్కరికి మాత్రము ఉపయోగము జరిగినది — కాని 60 కోట్ల భారతీయులకు సామాన్యులకు ఎవరు దిక్కు.

గోపాళం సాంబశివరావు మునిసిపల్ కౌన్సిలర్ బాపట్ల-522101.

అడవారి పై అడువారి అభాండాలు

ఆర్యా 1982 నవంబరు 2వ తేదీ మీ పత్రికలో 2వ పేజీలో ఇందిరమ్మ తెలుగుప్రజలకు సేవజేసేఅమ్మకాదు ఎన్. టి. ఆర్ - అనే శీర్షికక్రింద అసెంబ్లీలో నవంబరు 1వ తేదిన "తెలుగు దేశం" నాయకులు శ్రీ నందిమూరి తారకరామారావు గారి ప్రసంగం మీరు ప్రచురించారు.

దీనిలో "....ఈ ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టనగలే నదిరోడ్డుపై స్త్రీలమానభంగాలు వారిపై అత్యాచారాలు విచ్చలవిడిగా జరుగుతూంటే స్త్రీలకు సంరక్షణకలిగించలేని ఈ ప్రభుత్వం పెద్దలు ఇందిరాగాంధీమాత్రమే స్త్రీల పాలిటిదైవమని చెప్పుకోడంసిగ్గు టు" అని శ్రీ రామారావుగారు చెప్పారు.

ఈవార్త కొచేపల్లి మధ్య ప్రచురించారుకాబట్టి ఇవి శ్రీ రామారావుగారు అన్నమాటలే. మరి శ్రీ రామారావుగారు చెప్పేదాన్నిబట్టి "ఆంధ్రప్రదేశ్‌లో" మానభంగానికి లోనుగానట్టి ఆడదిలేనట్టేనా?

ఓట్లకోసం అడవాళ్ళకాళ్ళు పట్టుకోడంసహజమే. తప్పుకాదు. కాని ఈ విషయం ఆంధ్రదేశంలో ప్రతీవురు మరీ ప్రతీ స్త్రీ తెలుసుకొనివారిగా గ్రహించి అడువారిఅలజడిని కట్టిపెట్టాలి.

—నాటి "ఆంధ్రప్రభ శాస్త్రి" మదరాసు- 17.

కె. శే. హనుమంతు

ఆర్యా, బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణంలో బాగంగా వస్త్రులనిరాకరణ ఉద్యమం మొదలైన వాటికి సారధ్యం వహించి జైల్లవారి గుండెల్లో నిద్రించిన తెలుగు సింహం. కిన్నెగంటి హనుమంతు అయిన తల్లివారి దిమసకొండకు గుండెలు ఎదురొడ్డి వారి తుపాకిగుండ్లకు బలి అయినారు

యిది 1922వ సంవత్సరములో జరిగింది. అప్పటికి అయనకు సరిగా సంవత్సరాలు ఎండ్ల వయసు. ఎంతోమందికి ఆ దినాలు ఈ వారాలు అని జరుపుతున్న ఈ ప్రభుత్వం యింతవరకు అయిన స్మారక చిహ్నాన్నికూడా నెలకొల్పలేదు.

పి. వి. నాగిసాయిబాబు ఎన్. టి. ఆర్. యువసేన అధ్యక్షులు తెలుగు దేశం కార్యాలయం. విజయవాడ-2.

తేటలు

పరిచయం

డాక్టర్ కంబాలూరు వేంకటేశాచార్య

డా. ఆచార్య 8.10.1935 లో మదనపల్లెలో జన్మించారు. తండ్రి రాఘవేంద్రాచార్యులు గారు అప్పుడాదుకంతోపాటు భారత భాగవతాని మహాభారతం ప్రవచనంలో అనే సంపుటం ద్వారా వెలువరించారు. వీరు రచించిన 'దేవానాం ప్రియ' నాటకం పలుచోట్ల ప్రదర్శింపబడి ప్రజాదరణాన్ని దూరగొన్నది. ఈ నాటకం కర్ణాటక విశ్వవిద్యాలయం వారిపట్ల పరీక్షకు పాఠ్య గ్రంథంగా నిర్ణయించబడింది. కన్నడంలోని హరిదాస సాహిత్యాన్ని గురించి స్వర్ణ కవిని గురించి సెక్కు వ్యాసాలు వ్రాశారు.

డా. ఆచార్య మహాభారత అండ్ వేరియేషన్స్, పెరుంబేవనాల్—పంప అండ్ నన్నయ' అన్న విషయంపై పరిశోధన సాగించి తమ అంగ్ల సిద్ధాంత వ్యాసమునకు కర్ణాటక విశ్వ విద్యాలయము నుండి'డాక్టరేట్' పట్టాపొందారు. దాదాపు 600 పుటలున్న ఈ ఆంగ్ల సిద్ధాంత గ్రంథం ఆచార్యుల వారి తెలుగు, కన్నడ, తమిళ భాషాసాహిత్యంపైగల అధికారాన్ని, ఆంగ్ల రచనా వైదుష్యాన్ని విరూపిస్తున్నది. దక్షిణ భారత సాహిత్య వారసులే కాక తమెరికాకు చెందిన జార్జ్ వాషింగ్టన్ విశ్వ విద్యాలయావారున్నదగు ప్రొఫెసర్ ఆల్ప్ హిల్‌గేట్ బేటిల్‌గారి ప్రశంస లందుకొన్న ఈ సిద్ధాంత గ్రంథం.

ఇట్లూలు ప్రముఖ కళాశాలలో ఆంధ్ర శాఖాధ్యక్షులుగా వున్న డా. ఆచార్య నిరంతర సాహిత్య వ్యాసంగంతో పాటు గత వాలుగేళ్లుగా (సమితిసమయ బారతి) ప్రవచనము సాగిస్తున్నారు.

జానుమద్ది హనుమచ్ఛాస్త్రి.

దిట్టలు. [illegible] ఆచార్య [illegible] ఈ సిద్ధాంతం [illegible] తెలుగు అనువాదం ఎల్లప్రతులు గత రాతిపేర్లుగా వివిధ కళాశాలల్లో ఆంధ్రదేవ వ్యాసకులుగా పని చేస్తున్న డా. ఆచార్య సంస్కృతం, కన్నడ, తమిళ, సాహిత్యాలనే కాక ఆంగ్ల సాహిత్యాన్ని బాగా అధ్యయనంచేశారు. కథా రచయితగా ప్రసిద్ధులై స్రవంతి పత్రికలలో వెలువడిన తమ కథలను అంతర్జాతీయ

దినఫలం

13—11—1982 శనివారం

శక సం. 1904 కార్తీక సం. 22

• మేషం: ఎలాంటివనిసయినా యిచ్చి సాధించగలనై పుణ్యం ఈదినం ప్రదర్శి పనున్నాయి వస్తువులు ఎంతటి విలువగలవైనా సాధించుకోవగలుగుతారు.

• వృషభం ప్రజ్ఞరాణించగల అవకాశాలు చిక్కుతాయి. అధికారుల మూలాన ఒకానొక విషయం సులువుగా నెరవేరుతుంది కొందరకు ఆరోగ్య లోపం ఏర్పడుతుంది.

• మిథునం : ప్రతిభా వ్యుత్పత్తులు రాణించేఅవకాశాలు లభించగలదినం. చాలమందికి దుబారాతలవ తిడి ఏర్పడగలదినం నిదానంగా అన్నివ్యవహారాలు సర్దుబాటుచేసికోవాలి.

• కర్కాటకం అధికారాయానికి అధికారులఆదరణకు, అమూల్యవస్తుసేకరణకు అవకాశంగలదినం. గృహకార్యవిస్తరణకు సదవకాశం లభించగలదినమే.

• సింహం : విదానంగావృత్తిలో, ఉద్యోగంలో మీకు లాభించగలదనే శుభవార్త వినగలుగుతారు జరిగింది జరుగగా పోయింది పోగా ఒకానొక విషయంలో మీకు మేలుచేకూడుతుంది

• కన్య : చాలమందికి, అధికారవర్గం మేలుచేయగిలదని గ్రహించారి దిగ్గిరి బందువులమూలాన అదిక వ్యయానికి అవకాశంగల దినం.

• తులం మితో వివాదపడాలనీ మిత్రుల బంధువులపాలుచేయాలనీ పెడబోధ పట్టించాలని కొందరుప్రయత్నిస్తారు. రాజకీయంగా కొందరకు మేలున్నది.

• వృశ్చికం : అవసరాలకు దిక్కుపోతే కందుతుంది. మాతనవ్యవహారాలు తెలిసికొనే అవకాశంకూడా ఉంటుంది. గృహాలంకరణసామాగ్రి సమకూర్చుకొంటారు.

• ధనుస్సు : ఎటుపోయినా ఏమి చేదామనుకొన్నా ఎవరిని కలిసికొందామనుకొన్నా కలసిరాదినంగా ఉంటుంది ఏమయినాస్వల్పంగా ఆదాయం లేకపోలేదు.

• మకరం : విలువగలవస్తువులో, వస్తువులో కొనగలుగుతారు నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్నిగూర్చి ముమ్మటిస్తారు

• కుంభం సాధారణంగా నెరవేరిపోగలదనుకొన్న ఒకానొక విషయంలో ఆటంకంకూడా సంభవమే అనవసరమైనఖర్చులుకూడా నెత్తినపడుతాయి.

• మీనం దూరప్రాంతాలకు ప్రయాణంచేయటం లాభదాయకవిషయాలు గ్రహించటం. రాజకీయంగా మేలుకొంటుంటం చాలమందివిషయంలో చెప్పదగినదినం.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

యుద్ధకాండ

మాయిజాల పద్మనాభస్వామి

26వ సర్గ

తౌ పదర్శ మహాతేజాః
ప్రద్యున్నౌద విభీషణః
అవచక్షేఽథ రామాయ
గృహీత్వా శుకసారణౌ 13

ఇంకామందున్న వానరసైన్యములో కాలుపెట్టారో లేదో విభీషణుడుమాది గ్రహించాడు. పాదుకదలకుండా పట్టుకుని రామునివద్దకు ఈడ్చుకువచ్చి ఇలాగన్నాడు.

(తానూ రాక్షసుడేకనుక రాక్షస మాయను ఇట్టేగ్రహించాడు విభీషణుడు.)

తస్యేతౌ రాక్షసేంద్రస్య
మంత్రిణౌ శుకసారణౌ
లంకాయా స్సమనుప్రాప్తౌ
దారౌపర పురంజయ ! 14

రఘురామా ! దూరు ఈ యిద్దరూ ఎవరో చెప్తున్నాను అలించు ప్రభూ ! వానరులుకారు ఆ రాక్షసరాజుకి అక్కడా ఇక్కడా ఇలాగే మాయ వేషాలతిరిగి కబుర్లు చెవికిచేర్చేసన్ని హితచారులూ, మంత్రులున్నూ లంక నుండివచ్చారు. వీరిపేర్లు శుకుడు సారణుడు

—: విడివిపేర్లు :—

తౌదృష్ట్వా వ్యథితౌరామం
నిరాశౌ జీవితేశదా
కృతాంజలి పుటేభీతౌ
వచనం చేద మూచతుః 15

ఆ యిద్దరూ రాముణ్ణిచూచారు. బ్రతుకు తెల్లవారిపోయిందనుకున్నారు. ప్రాణాలపై ఆశవదులుకున్నారు. చేతులు జోడించి గజ గజ లాడుతూ రాముణ్ణి ఉద్దేశించి ఇలాగన్నారు.

అనామిహ గతౌభీమ్య !
రావణ ప్రహితావుభౌ
పరిజ్ఞాతుం బలం కృత్స్నం
తవేదం రఘునందన ! 16

రఘురామా ! ఉన్నది ఉన్నట్టు మనవి చేస్తున్నాము విను మహాత్మా రావణుడు పంపగా వచ్చాము నీ స్వాధీనములో ఉన్న యీ వానరబలం ఎంత ? నీబలం ఏలాటిది ? అని తెలుసుకురమ్మన్నాడు. ఇది మాకు పుట్టినబుద్ధికాదు.

[సశేషం]

ప్రథమ బహుమతి రూ. 20 లు

తల్లి చెప్పిన సాక్ష్యం

రాజావంద్ర దర్శకత్వంతో రూపొందిన "మొండి మనం" చిత్రంలో నాకెంతోగానో నచ్చిన సన్నివేశం — చిత్రంలోని చివరి కోర్టు సన్నివేశం. ధనమదంతో కళ్ళు మూసుకుపోయి ఆమాయకురాలైన అమ్మాయిని చెరచి ఆమె ప్రాణాలు బలికొన్న దుర్మార్గుడు శేఖర్ బాబు (ప్రసాద్‌బాబు) ఆ నేరాన్ని ఎంతో నేర్పుగా హీరో రవీంద్రబాబు (చిరంజీవి) మీదకు నెట్టడం. ఆ కేసు కోర్టులో విచారణకు రాగా రవీంద్రబాబు తల్లి అన్నపూర్ణను సాక్ష్యంగా బోనులోనికి దెట్టం జరుగుతుంది. ఆమె తన సాక్ష్యంలో తన కొడుకు మొండివాడని, ఉద్రేకి, ముక్కోపి, కితినుడు దురుసుతనం కలవాడని చెబుతుంది. ప్రేక్షకుల్లో నమ్మరాని పరిస్థితి ఏర్పడటంతో ఊహించని రీతిన అనుకొన్నదానిని చేయటంలో మొండివాడని, అన్యాయాన్ని అరికట్టడంలో ఉద్రేకి, నమ్ముకొన్నవారికి మోసం చేసేవారిపట్ల ముక్కోపి, న్యాయముకోసం దుష్టశిక్షణ, శిష్టరక్షణకై కతినుడని చెప్పటంనున్ను ఎంతగానో ఆకట్టుకొన్న ఆశ్చర్యాన్ని కల్గించే దృశ్యం

—యరిమామూడు చంద్రశేఖర్
(తిరువతి)

ద్వితీయ బహుమతి రూ. 15 లు

"చాలా పెద్దదానవైనావమ్మా!"

"ఇల్లాలి కోరికలు" సినిమా చూసాను. ఈ చిత్రంలో నాకు బాగా నచ్చిన సన్నివేశం వ్రాస్తున్నాను. భారతి (జయసుధ) భర్తను విడిచిపెట్టి వచ్చిన తరువాత తన అడబడుచు రోహిణి స్కూలుకు వెళ్ళకుండా తన బాయ్ ఫ్రెండుతో తిరగటం చూసి ఇలా అంటుంది, ఇలా ఒక మగాడితోతిరిగితే లోకులు ఏమనుకుంటారమ్మ అంటే ఆ అడబడుచు మరి మొగుణ్ణి విడిచిపెట్టినవాళ్లను ఏమిఅనరా ఈ లోకులు అంటుంది. అప్పుడు భారతి నీకు నేను చీరకొనిపెట్టి తప్పుచేసేనమ్మా అన్న సన్నివేశం నన్ను బాగా ఆకట్టుకొంది....

—పున్నం గౌరి కంకర్
(తణుకు)

తృతీయ బహుమతి రూ. 10 లు

మూడు అవతారాలు

"త్రకంగిణి" చిత్రం ఓ పరుష్యాత్మకచిత్రం. ఈ చిత్రంలో హీరో, హీరోయిన్‌ను పెళ్ళాడాలంటే ముందు ముగ్గుర్ని జయించాలి. ఆ ముగ్గురు హీరోయిన్ పెద్ద అన్న చిన్న అన్న వదిన ఆ ముగ్గుర్ని తన హఠాత్తైన గ్రద్దముక్కుపంతులు (గొల్లపూడి) సలహాతో జయిస్తాడు. జయించినమర్నాడు ముగ్గురుకి మూడు విభిన్నపాత్రలలో ఎలా కన్పించాలో తెలియక గ్రద్దముక్కుపంతులు సహాయంతో ముగ్గురు చిన్నపిల్లలను మూడు విభిన్నపాత్రలు నట్టింపజేసి పరిచయంచెయ్యడం, ఆ ముగ్గుర్ని హీరోయిన్ అన్నలు, వదిన ఎత్తుకోవడం నాకునచ్చిన సన్నివేశం.

—వి. సత్యనారాయణ
(అనకాపల్లి)

కరీంనగర్ జిల్లా గ్రంథాలయ ఉద్యమం

హైదరాబాదులో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపనకు స్వర్గీయ మాడపాటి హనుమంతరావు, డాక్టరు బూర్గుల రామకృష్ణరావు కొండా వెంకటరంగారెడ్డి, రావిచెట్టు రంగారావు, మునగాల జమీందార్, కొమర్రాజు లక్ష్మణరావు పంతులు ప్రభృతులు కృషి సల్పారు. హన్మకొండలో రాజరాజ నరేంద్ర భాషా నిలయం స్థాపన కూడా ఆలోచనలలోనే జరిగింది.

కరీంనగర్ జిల్లా హుజూరాబాదులో 1922 సంవత్సరంలో శ్రీ విశ్వేశ్వరాంధ్ర భాషా నిలయం ఏర్పాటయింది. కరీంనగర్‌లో 1923 సంవత్సరంలో ఉస్మానియాంధ్ర భాషానిలయం, మంథనిలో సరస్వతి నిలయం గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. సిరిసిల్లలో 1925 సంవత్సరంలో శ్రీ నారయాంధ్ర భాషా నిలయం జగిత్యాలలో జగదీశ్వరాంధ్ర గ్రంథాలయం, నుల్లానాబాదులో శ్రీ వేణుగోపాలస్వామి గ్రంథాలయాలు స్థాపింపబడినవి.

మహాదేవపూరులో శ్రీ హనుమదాంధ్ర గ్రంథాలయం, జమ్మికుంటలో జాతీయ గ్రంథాలయం, తోటపల్లిలో ఆంధ్రవిద్యాభివర్ధని గ్రంథాలయం, మానకొండూరులో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర గ్రంథాలయం, రుద్రంగిలో శ్రీనివాస గ్రంథాలయం, పెద్దపల్లిలో ఆంధ్రపటనాలయం, బెజ్జంకిలో ఆంధ్ర విజ్ఞానవర్ధనీ గ్రంథాలయం స్థాపించబడినట్లు 26వ సమావేశ ప్రత్యేక సంచికలో వెల్లడయింది. పోలంపల్లిలో చౌదరీజన గ్రంథాలయం, కోరుట్లలో ఆంధ్ర గీర్వాణ శ్రీవాణి విలాస గ్రంథాలయం, వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర మహాత్మ్య ప్రకాశిని గ్రంథాలయం, కనపర్తిలో శ్రీనివాసాంధ్రభాషానిలయం నెలకొల్పబడినట్లు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం రజతోత్సవ సంచికలో పేర్కొనబడింది.

నెమిలకొండలో విజ్ఞానప్రచారిణి గ్రంథమాలను స్థాపించి ఇరువది. పుస్తకములను ప్రచురించడం జరిగింది. తెలంగాణా ప్రాంతపు గ్రంథాలయాల అర్గనైజర్ శ్రీ కొమర్రాజు సత్యనారాయణరావు 1946 సంవత్సరంలో ఈ జిల్లాలో విస్తృతంగా పర్యటించి గ్రంథాలయాలను సందర్శించి తగు సూచనలు అందజేశారు. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం, జిల్లా శాఖను 1958 సంవత్సరంలో ఏర్పాటు చేసి శ్రీ బి. వెంకటరామారావును కన్వీనరుగా నియమించారు. తెలంగాణా గ్రంథాలయ జైత్రయాత్ర సందర్భంలో శ్రీయుతులు కోదాటి నారాయణరావు, పాతూరి నాగభూషణం, ఎల్లాప్రగడ కృష్ణమూర్తి, స్వర్గీయ కొమ్మా సీతారామయ్య ప్రభృతులు కరీంనగర్ సారస్వతజ్యోతి పంచార గ్రంథాలయంలో మే 26, 1960నాడు జరిగిన గ్రంథ బాండాగారుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంఘానికి స్వర్గీయ బి. సీతారాం నాయుడును అధ్యక్షుడుగా, శ్రీ బి. వెంకటరామారావును కార్యదర్శిగా శ్రీ కె. దామోదర్ రావును సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

జిల్లా శాఖకు జూన్ 18, 1980 సంవత్సరంలో రాష్ట్ర మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రారంభోత్సవం జరుపగా, అనాటి సభకు శ్రీ జువ్వాది చొక్కారావు అధ్యక్షత వహించారు.

అవిభక్త హైదరాబాదు ప్రభుత్వం 1948 సంవత్సరంలో చేసిన పౌరగ్రంథాలయాల చట్టం ప్రకారం 1958 సంవత్సరంలో జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకు జిల్లా కలెక్టరు అధ్యక్షుడుగా, విద్యాశాఖాధికారి కార్యదర్శిగా వ్యవహరించేవారు. ఆంధ్ర ప్రదేశ్ పౌర గ్రంథాలయాల చట్టం 1960 సంవత్సరంలో ఏర్పడిన మరునటినెంవత్సరం జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి ఎన్నికలు జరుగగా శ్రీ బి. వెంకటరామారావు చైర్మనుగా ఎన్నుకోబడినారు. జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి గ్రంథాలయ పితామహుడు సద్గ్రంథాలయ్యంకి వెంకటరమణయ్య ఏప్రిల్ 19, 1962 సంవత్సరంలో ప్రారంభోత్సవం జరిపారు. ఆనాటి సభకు పౌర గ్రంథాలయాల డైరెక్టరు శ్రీ కె. రాఘవ రెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థకు సెప్టెంబరు 20, 1965 సంవత్సరంలో జరిగిన ఎన్నికలో రెండవసారి కూడా శ్రీ బి. వెంకటరామారావు చైర్మనుగా ఎన్నికయ్యారు.

మార్చి 3, 1969 సంవత్సరంలో జరిగిన మూడవ సారి ఎన్నికలో శ్రీ కె. విద్యాసాగర్ రావు చైర్మనుగా ఎన్నుకున్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనానికి అనాటి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శంకుస్థాపనచేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు ఆగస్టు 14, 1973 సంవత్సరంలో జరిగిన ఎన్నికలో శ్రీ బి. వెంకటరామారావు చైర్మనుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర పౌరగ్రంథాలయాల శాఖమంత్రి డాక్టరు సి.హెచ్. దేవానందరావు 1975 సంవత్సరంలో తోటపల్లి, ధర్మపురి, వేములవాడ శాఖా గ్రంథాలయాలకు ప్రారంభోత్సవం జరిపారు. తోటపల్లి శాఖా గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన జరిగింది.

(ఇంకా వుంది)

— బి. కోటేశ్వరరావు.

కళాప్రపూర్ణ వెంపరాలకు అక్షరాభిషేకం

కాకినాడ, నవంబరు 11: విద్వత్ కవి శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి తమకు ఆంధ్ర విశ్వ విద్యాలయం "కళాప్రపూర్ణ" బిరుదు ఇచ్చినది పురస్కరించుకొని శ్రీ విశ్వనాథ సాహిత్య పీఠము వారు చేసిన అక్షరాభిషేకమునకు కృతజ్ఞతలు వెల్పుతూ, తాము కిరాప్రపూర్ణుడను కానని ఇట్లు సభలో కూర్చోపెట్టి ఇంతటివాడు అంతటివాడు అని పలువురు అతిశయోక్తులు చెప్తూంటే సిగ్గుగా వున్నదని అన్నారు. ఈ సందర్భంగా తమగురువు లను స్మరించి జోహార్లు అర్పించారు. తాము రచించిన శంకర విజయంలోని కొన్ని ఘట్టాలను చదివి వినిపించారు.

ముఖ్యఅతిథి శ్రీ సి. రామన్ (ప్రాజక్టు డైరెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ) మాట్లాడుతూ ఇప్పటికయినా కళాప్రపూర్ణ బిరుద ప్రదానం చేసినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

శ్రీ నుస్లర్ శ్రీనివాసరావు దంపతులు కళా ప్రపూర్ణ శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారిని సన్మానించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణంగా కవులు పడితులు అహంభావంతో సామాన్యులపై విరసన భావంతో ప్రవర్తిస్తారని అటువంటివి మచ్చుకైనా కనబడని శ్రీవెంపరాల కళాప్రపూర్ణుడని అన్నారు.

శ్రీ తాడేపల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ శ్రీ వెంపరాలకు "మహామహోపాధ్యాయ బిరుదు, శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి గారికి "భారతరత్న" బిరుదులియ్యాలన్నారు. శ్రీ కందుకూరి శ్రీరామచంద్రమూర్తి, శ్రీ మల్లాది రామచంద్ర శాస్త్రి, డాక్టరు యస్. రామచంద్రారెడ్డి, శ్రీ మల్లాది శివరామ శాస్త్రి, శ్రీ పి. రాజగోపాల్ అక్షరాభిషేకము చేశారు. శ్రీ దేవర కొండ శేషగిరిరావు మాట్లాడుతూ ఆంధ్రదేశం శ్రీ వెంపరాలని సరిగా ఉపయోగించుకోలేదన్నారు.

శ్రీ నండూరి పార్థసారథి మాట్లాడుతూ శ్రీ వెంపరాల వ్యాకరణంలో మహా పండితుడు అని, వారు పాండురంగ మహాత్మ్యానికి వ్యాఖ్య వ్రాయాలని కోరారు. శ్రీ దంటు సూర్యారావు మాట్లాడుతూ శ్రీ వెంపరాల ఆంధ్రానామ్యుల్ జాన్‌సన్ అని, వారు సూర్యాంధ్ర నిఘంటువు పూర్తి చేశారని, వారిని అతిత్వరలో కాకినాడ వాస్తవ్యులు ఘనంగా సన్మానించాలను కొంటున్నారని అన్నారు. శ్రీ చామర్తి కనకయ్య, శ్రీ వెంపటి సర్వసులభుడనారు, శ్రీ నిత్యనాథ సత్యనారాయణ, (టెలిగ్రామ్ డిపార్ట్‌మెంటు) మాట్లాడుతూ, మబ్బులేని చంద్రుడే కళాప్రపూర్ణుడు అన్నారు. శ్రీపేరా భరతశర్మ గారి మాతృశ్రీ శ్రీమతి రాజ్య లక్ష్మమ్మ తాను అభిమానించే వెంపరా కద్యాలను చదివారు. సర్వశ్రీ పి. కృష్ణమూర్తి, శ్రీ బులుసు సత్యనారాయణ శాస్త్రి, శ్రీమతి శ్రీ పాద అన్నపూర్ణ, కుమారి నళిని ప్రభృతులు ఉపన్యసించారు. డాక్టర్ టి. శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

(కం)

'ముగ్గురు పిల్లలుండితీరాలి'

18 నెలలు మొదలుకొని 13 సంవత్సరాల వరకు వయస్సుగల అర్గురు పిల్లలుగల వెల్గా ఎరిక్ జ్వెర్గిడ్జిన్స్‌లు అత్యంత విలక్షణమయిన దంపతులు.

సోవియట్ లాత్వియాలోని కుటుంబాలలో 2 శాతం మాత్రమే అర్గురు బిడ్డలను కలిగివున్నాయి. అక్కడి కుటుంబాలలోని సగటు బిడ్డల సంఖ్య 1.6 శాతంమాత్రమే. ఇది సోవియట్ ప్రభుత్వానికి అందోళన కలిగిస్తోంది. ప్రస్తుత జనాభా సంఖ్యను నిలబెట్టాలన్నా యిది సరిపోదని నిపుణులు భావిస్తున్నారు.

వెల్గా ఎరిక్‌లిద్దరూ పెద్ద కుటుంబాలనుండి వచ్చినవారే. అంచాత అర్గురు బిడ్డల పెంపకం వారికి భారమనిపించడంలేదు. ఎక్కువ మంది పిల్లల్ని కని, పెంచాలని వారు ఉద్దేశ పూర్వకంగానే నిర్ణయించుకున్నారు.

"మాలాంటి పెద్ద కుటుంబంలో ప్రతి ఒక్కరూ యితరులకు సాయపడాల్సిందే" అంటారామె.

వెల్గా ఒక సెకండరీ పాఠశాలలో లాత్వియన్ భాష బోధిస్తుంది. ఎరిక్ పెళ్ళయ్యాకనే సాయంకాల పాఠశాలలో చదివి ఎలెక్ట్రికల్ ఇంజనీరు పట్టా పుచ్చుకున్నాడు. పెద్ద పిల్లలు ముగ్గురూ ఆయన ఇంజనీరింగ్ కోర్సు చదువుతూండగా పుట్టినవారే.

"ప్రధానమయిన యిబ్బందుల్ని మేము యిప్పటికే అధిగమించాం. మా కవలలు పగలంతా నర్సరీలో వుంటారు. అంచాత మాకు బాగా వెసులుబాటు లభించింది. ఈ అవసరం మాకెంతగానో వుంద"ని అంటుంది వెల్గా.

ఎరిక్ సాయమె లేకుంటే నేను కుటుంబాన్ని నెట్టుకు రాగలిగే దాన్ని కాదు. ఆయన చాల మంచి భర్త. తండ్రి చెప్పులు, బైసికిల్ రిపేరు మొదలు యింటి పనులన్నిట్లో ఆయన సంతోషంగా తోడ్పడుతారు — అంటోంది వెల్గా.

"డబ్బు విషయంలో మాము కొంత జాగరూకత వహించాల్సి వున్నా, ఒకే బిడ్డ వున్న కుటుంబంకంటె మా పరిస్థితి హీనంగా లేదా"ని చెప్పాడు ఎరిక్.

బిడ్డలకిస్తే భత్యాలమూలంగా వారి తిండికి, బట్టలకు అయ్యే ఖర్చులన్నీ వెళ్ళిపోతున్నాయి. ఇక సర్వరీ పోషణ, వైద్యం వగైరాలన్నీ పుచితమని వేరుగా చెప్పనక్కరలేదు.

"సోవియట్ యూనియన్ అంతట్లోకీ లాత్వియాలో జననాంరేటు అతి తక్కువగా వుండడం మాకెంతో అందోళన కలిగిస్తోంద"ని డా. బ్రునోమీజ్‌గైలిస్ పేర్కొన్నారు. జనాభా పెరుగుదలను స్థిరీకరించేందుకై ప్రతి కుటుంబానికి ముగ్గురు బిడ్డలుండడం అవసరమని తాము భావిస్తున్నట్లుగా చెప్పారు డా. బ్రునో. "అయితే ఎవరినీ బలవంతం చేయలేంగదా, ప్రజాం ప్రోత్సాహకాల ద్వారానే ఏదయినా సాధించాలి కుటుంబ వ్యవహారాలలో జోక్యం చేసుకునే అధికారం ఎవరికీ లేదు ప్రతి జంటా తమ కుటుంబ పరిమాణాన్ని తామే నిర్ధారించుకోవాలి" అంటారాయన.

జ్యోతిష్య శాస్త్రనేత్ర సలహా సమాధానాలకు ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

కత్తిరించవలెను

జనన తేది—సమయం
జనన ప్రదేశం
జనకాలు

దశ తిథి పం. సి. రా.

రాశి | అంశ

ప్రశ్న :

.....

.....

.....

పేరు : .....

ఊరు : .....

నిడదవోలు

పుణ్యవతి కీ. శే. మద్దుల సత్యవతి సంస్మరణ

పుణ్యవతి కీ. శే. మద్దుల సత్యవతి. సత్యవతి ప్రేమపూర్వక నివాళి నందిరము.



జననము: 10—8—1936 నిర్యాణము: 9—11—1977

పంచమ సంవత్సరీక పుణ్య తిథి: 13—11—82.

13—11—82 తేదీన, మందిరమువద్ద పూజలు, సంస్మరణ, చిత్రప్రదర్శనమువగైరా

14—11—82 తేదీన, మందిరమువద్ద, బీదల కన్నదానము, వస్త్ర దానము వగైరా.

నీ అనురాగమయీ! నీవు మమ్ము విడిచి 5 సంవత్సరములు అయిననూ మా హృదయంలో నిండివున్న నీ అనురాగ ఆప్యాయతలు మమ్ములను ఎన్నడూ విడనాడవు. ఎన్ని జన్మలకైనా నీలాటి కరుణామూర్తి మాకు కావాలి.

నీ ఆశీస్సులకై యెదురు చూచే,
నీ భర్త మద్దుల గౌతయ్య,
కుమారులు, కోడళ్ళు,
కుమార్తెలు, అల్లుళ్ళు.

నిడదవోలు,
7.11.82.

UPSC Advt. No. 46

Applications on prescribed form are invited by 13th December, 1982 (27th December, 1982 for applicants from abroad & for those in the Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North-Eastern region, Ladakh Division of J & K State, Sikkim, Lahaul & Spiti Distt. of Himachal Pradesh). Pay scales and upper age limits immediately follow the name of the post.

MINISTRY OF DEFENCE

1. Six Specialist Medical Officrs (Gynae & Obst.), Ordnance Factory Hospital. *(1 post each resvd for SC & ST)*—Rs. 1500–2000. 45 yrs. Not relaxable for Govt. servants. EQ: (i) A *recog medical qual.* (ii) Post grad Deg in Gynae & Obst. (iii) Minimum 3 yrs exp in concerned speciality after acquiring the Post-grad Deg.

2. Six Specialist Medical Offcrs (Surgery). *(1 post each resvd for SC & ST)*—Rs. 1500–2000. 45 yrs. Not relaxable for Govt. servants. EQ: (i) A recog medical qual. (ii) Post-grad Deg in Surgery. (iii) Minimum 3 yrs exp in concerned speciality after acquiring the Post-grad Deg.

3. One Scientist 'D', Naval Sc & Techl Lab, Visakhapatnam, R & D Orgn.—Rs. 1500–2000. 45 yrs. EQ: (i) 2nd Cl Deg in Naval Architecture, Mech Engg/Aeronautical Engg or eqv. (ii) 8 yrs exp in res/design/dev/production of ships structures, off-shore structures or aircraft structures & structural vibration studies.

MINISTRY OF HEALTH & F.W.

4. Two Profs of Orthopaedic Surgery (1 each at Jipmer, Pondicherry & L.H.M.C. & Smt. S.K. Hospital, New Delhi). *(Post at Jipmer resvd for SC, falling unresvd)*—Rs. 1800–2250+NPA @ Rs. 600 p.m. 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) A Post-grad Deg qual in Orthopaedics. (iii) 12 yrs standing in the profession with at least 8 yrs exp as Assoc/Asstt. Prof/Reader in a Medical College or teaching Instn after the requisite Post-grad Deg qual out of the aforesaid 12 yrs standing. (iv) Extensive pract & admin exp in the field of medical relief, medical res, medical education or public health orgn.

5. One T.B. Specialist, National Tuberculosis Instt, Bangalore. *(Resvd for ST)*—Rs. 1100–1800+NPA. 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad qual in Tuberculosis. (iii) At least 3/5 yrs work in a respons position connected with the speciality for Post-grad Deg/Dip holders respectively.

6. One Dy Adviser (Ayurveda), D.G.H.S. *(Resvd for ST)*—Rs. 1300–1700. 50 yrs. Relaxable for Govt. servants upto 5 yrs. EQ: (i) A recog medical qual incl in Part I of the 2nd Schedule or in the 4th Schedule to the IMC Council Act, 1970 (48 of 1970). (ii) Post-grad Deg or Dip/Certificate in Ayurveda of a recog University/Statutory Faculty/Board/Council or eqv. (iii) Enrolment in the Central or a State Register of Indian Medicine. (iv) 12 yrs pract exp in a respons capacity in an Ayurvedic Hospital/Dispensary or teaching of Ayurvedic subjects in a recog Instn or in a Res Lab/Instn dealing with Ayurvedic subjects. (v) Good knowledge of English, Sanskrit & Hindi.

MINISTRY OF INDUSTRY

7. Nine Small Industry Promotion Officrs (Elect), S.I.D.O. *(3 posts resvd for SC & 1 post resvd for ST, falling unresvd)*—Rs. 550–900. 30 yrs. EQ: (i) Deg/Dip in Elect Engg or eqv. (ii) In case of Dip holders, pract exp for about 3 yrs in manufacture of light elect machinery & appliances/production of radios & electronic instruments.

MINISTRY OF LABOUR

8. One Asstt Dir of Trg, D.G.E. & T.—Rs. 700–1300. 35 yrs. EQ: (i) Deg in Mech/Elect/Industrial Engg or eqv. (ii) 2 yrs industrial exp in the field of industrial Engg in a large industrial estt.

9. One Asstt Dir of Trg, D.G.E. & T. *(Resvd for SC)*—Rs. 700–1300. 40 yrs. EQ: (i) Deg in Mech/Elect Engg or eqv (ii) 2 yrs industrial exp in the *maintenance/repairs of refrigeration & air conditioning plants in a medium/large industrial estt.*

10. One Asstt Dir of Trg, D.G.E.&T *(Resvd for SC)*—Rs. 700–1300. 40 yrs. EQ: (i) Deg in Chemical Engg/Tech or eqv or M.Sc. Deg in Industrial Chemistry. (ii) 2 yrs industrial exp in a chemical/petro-chemical/fertilizer plant.

11. One Asstt Dir of Trg, D.G.E.&T *(Resvd for ST, falling unresvd)*—Rs. 700–1300. 35 yrs. EQ: (i) Deg in Mining Engg or eqv. (ii) 2 yrs industrial exp in the maintenance & repair of coal mines machinery & equipment.

MIN OF RURAL DEVELOPMENT

12. One Marketing Dev Offcr (Cold Storage Refrigeration), D'te of Marketing & Inspection. *(Resvd for SC, falling unresvd)*—Rs. 650–1200. 30 yrs. Not relaxable for Govt. servants. EQ: (i) Deg in Mech or Elect Engg or eqv. (ii) About 2 yrs exp in a respons capacity in installation, maintenance of refrigeration plants or ice & cold storage plants of industrial type.

MIN OF SHIPPING & TRANSPORT

13. One Lecturer in Radar & Electronics, L.B.S. Nautical & Engg College, Bombay *(Resvd for SC)*—Rs. 650–1200. 35 yrs. EQ: Deg in Telecommunication Engg or eqv. *OR* Deg in Elect/Electronics Engg with specialisation in Communication Engg or eqv. *OR* 2nd Cl Radio Telegraph Operator's Certificate issued by the Ministry of Communications & 3 yrs exp as Radio Offcr on Ships.

MINISTRY OF WORKS & HOUSING

14. One Jr Tech Offcr, National Building Orgn. *(Resvd for SC)*—Rs. 550–900. 35 yrs. EQ: Deg in Chemical Engg or Ceramics or Master's Deg in Chemistry or Organic Chemistry or eqv.

GOVT. OF GOA, DAMAN & DIU

15. One Chief Mining Engr, D'te of Industries & Mines, Panaji. *(Resvd for SC)*—Rs. 1100–1600. 45 yrs. EQ: (i) Deg in Mining Engg or Dip in Mining from the Indian School of Mines, Dhanbad or eqv. (ii) About 5 yrs exp in a respons position in Mines or in Govt. Deptt dealing with mineral investigation & regulations & dev of mines & minerals.

16. One Lecturer in Maths, College of Engg, Goa, Farmagudi—Rs. 700–1300. 35 yrs. EQ: 2nd Cl M.Sc. (where classes are given in the exam.) or 1st Cl B.Sc. *OR* 2nd Cl B.Sc. with M.Sc. (in the Pass Cl) with 2 yrs teaching exp as a Demonstrator *OR* M.Sc. (where classes are not given at that exam.) with 2nd Cl at B.Sc. exam. *OR* Ph.D. in the subject irrespective of the classes obtained at the Bachelor's and/or Master's Deg exam. or eqv.

DELHI ADMINISTRATION

17. One Subject Specialist (Hindi), D'te of Education. *(Resvd for SC)*—Rs. 650–1200. 40 yrs. EQ: (i) 2nd Cl Master's Deg in Hindi or eqv. (ii) Deg/Dip in Education or teaching. (iii) 5 yrs teaching exp in the subject concerned. (iv) Exp in education res & curriculum dev.

ADVT. NO. 47

Rectt of Fifteen Posts of Asstt Marketing Offcrs (Group I), (Survey & Trg Sub-Group), D'te of Marketing & Inspection, Ministry of Rural Development. Reference UPSC Adv. No. 36, Item No. 13 published on 4.9.82. It is notified for general information that the total number of posts has been increased from 15 to 21. Of these, 3 & 1 posts are exclusively reserved for SC & ST candidates respectively. Other conditions remain unchanged.

- For application forms, write to Secretary, UPSC, New Delhi-110011 with unstamped self-addressed envelope (23×10 cms) indicating name of post, Advt. No. & item No. or obtain it from UPSC counter on working days/University Employment Bureaux/State Public Service Commissions/Union Territories Administration at Port Blair, Aizawl, Pondicherry, Panaji, Itanagar & Asstt Employment Officer, Kavaratti/All India Radio Stations, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala, Aizawl, Pasighat, Tezu, Tawang, Silchar, Jeypore, Panaji, Gauhati & Calicut. CANDIDATES FROM ABROAD MAY APPLY ON PLAIN PAPER, IF FORMS ARE NOT AVAILABLE WITH THE EMBASSY/MISSION FOR THE POSTS OTHER THAN EXAMINATION.
- Candidates belonging to SC/ST may also ask for Caste Certificate forms along with application form.
- Qualifications relaxable at Commission's discretion.
- Age limits as on 13.12.1982. Relaxable for displaced persons, SC, ST and Govt. servants, unless stated otherwise.
- Fee in crossed Indian Postal Orders for Rs. 8 (Rs. 2 for SC & ST) to accompany the application. Candidates abroad should enclose the fee receipt issued by the Indian Embassy/Mission.

For details see Employment News/Rozgar Samachar issue dated 13.11.1982 published by the Publications Division, Ministry of I & B, Government of India, East Block IV, Level 7, RK Puram, New Delhi-110066.

davp 560 (38)/82

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

26–11–82 తేదీ
దీపావళి ప్రత్యేక సంచిక

దీపావళి ముచ్చట్లు

వ్యాసాలు : శీర్షికలు

- ★ దీపావళి పండుగ పరమార్థం
- ★ బాణాసంచా వయస్సెంత?
- ★ శ్రీదేవి – దీపావళి
- ★ ధర్మపథం, కవితలు, ప్రత్యేక కార్టూనులు

యెక్కువ పుటలు

కథలు :

అన్వేషణ

జాలి ఖరీదు

మమత

★

ఇవికాక

దీపావళి బహుమతి పొందిన మరో 3 కథలు

★

సీరియల్స్:

రాగాగ్ని

జీవన్మృతులు

నీలాకాశం

వెల రూ. 2.25

ఉపాధి పథకాలకు రు. 4.75 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబరు 12:

1982–83 సంవత్సరం చివరి మూడు మాసాలకు జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రు. 4.75 కోట్లు మంజూరు చేసింది.

పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ జె. మోదరం ముత్యంపేట శుక్రవారం సచివాలయంలో పత్రికలవారితో మాట్లాడుతూ ఇప్పుడు విడుదల చేసినది. 4.75 కోట్ల మొత్తంలో రు. 2.50 కోట్లు పాతకాల బిల్లులు. ఇతర బిల్లుల నిర్మాణానికి వెచ్చిస్తారని చెప్పాడు.

ఇతర పనులకు రు. 1,025 కోట్లు, కోడ్ పనులకు రు. 2.50 లక్షలు ఖర్చు చేస్తారు. భూమి చదును చేసేందుకు, ఇళ్ళ నిర్మాణానికి రు. 1.20 కోట్లు జిల్లా హరిజన గిరిజన సంక్షేమశాఖ విడుదల చేయబడినట్లు మంత్రి తెలిపారు.

ప్రస్తుతం విడుదలచేసిన మొత్తాన్ని గతంలో చేపట్టి మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి వినియోగించవలసిందిగా ప్రభుత్వం జిల్లా అధికారులను ఆదేశించింది. పాత పనులు పూర్తి గాకుండా కొత్త పనులు చేపట్టరాదని స్పష్టం చేసింది.

ఈ మొత్తాలను జిల్లా పరిషత్‌లు బ్యాంకులకు చేరాయించేస్తారు అనావృష్టి ప్రాంతాలలోని అనంపూర్‌లో ఉన్న పనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని మంత్రి తెలిపారు.

పనికి ఆహారం పథకం క్రింద గత ఐకాయిలను చెల్లించేందుకు రు. 5.50 కోట్లు విడుదల చేయవలసిందిగా కేంద్రానికి అనేక లేఖలు వ్రాసినా సమాధానం లేదని మంత్రి ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పాడు. ఈ విషయమై ఢిల్లీ వెళ్ళి కేంద్ర మంత్రులతో చర్చించగలమన్నారు.

హరిజనుల పనిచేసే ప్రాంతాలలో గొట్టపుబావుల తవ్వకానికి అయ్యే ఖర్చు లన్నీ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్‌లకు 84 లక్షల 64 వేల రూపాయలు గ్రాంటుగా మంజూరు చేసినట్లు శ్రీ మునుస్వామి తెలియజేశారు.

1982-83 సంవత్సరంలో గిరిజన ప్రాంతాలలో గొట్టాలద్వారా నీటిని సరఫరా చేసే పథకాల అమలుపై జిల్లా పరిషత్‌లకు ప్రభుత్వం రు. 30 లక్షలు గ్రాంటుగా విడుదల చేసినట్లు మంత్రి చెప్పారు.

విజయవాడ కార్పొరేషన్‌ను రద్దుచేస్తారా?

విజయవాడ, నవంబరు 12:

విజయవాడ కార్పొరేషన్ మేయర్ పైనా పాలకవర్గమైనా కమ్యూనిస్ట్ కూటమిపైనా తామూ మరో ఇందిరా కాంగ్రెస్ కార్పొరేటర్ శ్రీ కొండవీటి మోహన రంగా రాసిన 27 ఆరోపణలకు సంబంధించిన సాక్ష్యాధారాలను దర్యాప్తు అధికారికి సమర్పించామని అమరావతి ఏమీ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ జి. ఎస్. రాజు పత్రికలవారికి వివరించారు.

అధికార దుర్వినియోగం నిధుల గోల్‌మాల్‌కు సంబంధించిన ఈ ఆరోపణలను దర్యాప్తు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం పురపాలకశాఖ కాయిట్ డైరెక్టరును నియమించనీ, ఆయన తాము సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించారని శ్రీ రాజు వివరించారు.

తాము సమర్పించిన సాక్ష్యాధారాలు రాష్ట్రప్రభుత్వం తగు చర్య తీసుకోగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

తగు చర్య అంటే ప్రజలచే ఎన్నుకోబడిన కార్పొరేషన్‌ను రద్దుచేయటం కూడా దాని పరిధిలో వస్తుందా అని ప్రశ్నించగా "ఆ అవకాశం లేకపోలేదు" అని ఆయన చెప్పారు.

ప్రభుత్వ జి.ఓ.కు వ్యతిరేకంగా ఆమరావతి పట్టణాభివృద్ధిసంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రభుత్వం పరిశీలనలోనున్నదని పురపాలకశాఖ మంత్రి శ్రీ ఆర్. వెంకట్ అన్నారన్నారు. విజయవాడ శ్రీ రాజు అన్నారు.

అమరావతి పట్టణాభివృద్ధిసంస్థ యిచ్చే అధికారాలకు మించకుండా విజయవాడ కార్పొరేషన్ వ్యవహరించగలదని ముఖ్యమంత్రి కమిషనర్ హామీ యిచ్చారని, అందుమీద గత శనివారం తాము రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నామని ఆయన వివరించారు.

హిందూపురంనుండి రోశయ్య పోటీ?

హిందూపురం, నవంబరు 12:

రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో హిందూపురం నియోజకవర్గంనుండి ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయవలసిందని హోంశాఖ మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్యను స్థానిక పార్టీ సమితులు అడిగారు.

శ్రీ రోశయ్య యిటీవల యిక్కడికి కాస్త సందర్భంగా పట్టణ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ కె. ఆనంత రామయ్య పట్టణ యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఇ. ఆనూర్తి, వార్డ్‌కి వర్గార్ శ్రీ వై. నజుండప్ప ప్రభృతులు అయనను కలుసుకొని ఇక్కడినుండి పోటీ చేయవలసిందిగా కోరారు.

ఈ విషయాన్ని రాష్ట్ర కాంగ్రెస్, కాంగ్రెస్ అధిష్ఠానవర్గం దృష్టికి తీసుకొని వెళ్ళగలనని, వారి అభిప్రాయం ప్రకారం నడుచుకొనగలనని శ్రీ రోశయ్య వారికి హామీ ఇచ్చారు.

హిందూపురం శాసనసభ నియోజకవర్గపు ప్రస్తుతసిట్టింగు శ్రీ కె. తిప్పేస్వామికూడా ఇందిరా కాంగ్రెసుకు చెందినవారే.

78లో జరిగిన ఎన్నికల్లో ఇం.కాం. అభ్యర్థి శ్రీ తిప్పేస్వామికి 42(91 ఓట్లు రాగా జనతాఅభ్యర్థి శ్రీ కె. వాగిభూషణ రెడ్డికి 20731 ఓట్లు వచ్చాయి. అప్పటి రెడ్డికాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జి. సోమశేఖర్‌కు 6325 ఓట్లువచ్చాయి. (కం)

విదేశాల్లో వైద్యం: శ్రీమతి భుట్టోకు అనుమతి

కరాచీ, నవంబరు 12:

శ్రీమతి బేనజీర్ భుట్టోను ఈనెల 18న కేన్సర్ వ్యాధి చికిత్సకు విదేశాలకు పోనివ్వాలని దేశం భుట్టోను వదిలి పారిపోయిన మాజీ మెడికల్ బోర్డు అంగీకరించింది. చికిత్సకు అనుగుణంగా సిఫారసు చేస్తుంది అని శ్రీమతి భుట్టో కుటుంబ వైద్యుడు అన్నారు.

మెక్సికో దేశంలో చికిత్సకు అవకాశం ఉందనుకుని విదేశాలకే ఆమెను పంపాలని మెడికల్ బోర్డును కోరుతున్నట్లు గతిగామని డా అబ్దుల్ గనీ యూసఫ్ తెలియజేశారు. మెడికల్ బోర్డు వారు గంటల సమావేశం జరిపిన అనంతరం అయన ఈ నిర్ణయం విలేకరులకు చెప్పారు.

అయితే మెడికల్ బోర్డు దీనిపై వెంటనే ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. అయితే ఇస్లామాబాద్ నుంచి ఈ విషయమై ఒక అధికార ప్రకటన వెలువడగలదని బోర్డు అధ్యక్షుడు మేజర్ జనరల్ ఇస్రార్ చౌదరి అన్నారు.

ఇది ఇలా ఉండగా ఇంట్లో నిన్న మూర్ఛపోయిన శ్రీమతి భుట్టోను వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. ఆమె ఇంకా ఆసుపత్రిలోనే ఉన్నారు.

శ్రీమతి భుట్టోను చికిత్సకోసం విదేశాలకు పోనివ్వాలని ఇస్లామాబాద్ నుంచి వెలువడే దినపత్రిక 'ముస్లిం' ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది ఎందరో మిత్రులు శత్రువులను చికిత్సకై విదేశాలకు వెళ్ళేందుకు జనరల్ జియా ఇదివరలో అనుమతించారని, అదే మానవతా దృక్పథంతో శ్రీమతి భుట్టోకు కూడా అనుమతి ప్రసాదించాలని ఆ పత్రిక మాచించింది.

అలా వెంటనే అనుమతించడం జరగాలని, అలస్యమైతే పరిస్థితి చేయిజారి పోవచ్చునని పేర్కొన్నది. తరువాత విచారించి లాభం ఉండదోదని తెలియ చేసింది.

మెడికల్ బోర్డు చేసున్న జాప్యం ఎవరికి మోసగించ జాలదని, ఆమె ఆరోగ్యం, చివరికి ప్రాణానికే ప్రమాదం తెచ్చిపెట్టేందుకు అంతర్జాతీయంగా కుట్ర జరుగుతోందని చెప్పకుండానే తెలుస్తోందని కూడా పూటగా పనిచేస్తుంటే తర వత్రాలను సన్నిహితులు ప్రదర్శనలో వంచి పెట్టారు.



బ్రెజ్నెవ్ అంత్యక్రియలకు సన్నాహాలు

మాస్కో, నవంబరు 12

శ్రీ బ్రెజ్నేవ్ మృతివల్ల సోవియట్ ప్రజలు నెలరోజుల పాటు సంతాపం పాటిస్తున్నారు, కార్మిక సంఘాల భవనాలలో ఆయన భౌతికకాయం భద్రపరచబడింది. నేటి మధ్యాహ్నం నుంచి దేశప్రజలకు తమ ప్రియతమ నాయకుని భౌతికకాయం చూసే అవకాశం కల్పించబడింది.

సోమవారంనాడు రెడ్ స్క్వేర్‌లో లెనిన్ సమాధి దేవుకప్రక్క బ్రెజ్నేవ్ సమాధి నిర్మించబడుతుంది. క్రెమ్లిన్ గోడచెంట రాతి కట్టడంలో ఆయన భౌతికదేహం అనసం చేయబడుతుంది. జోసెఫ్ స్టాలిన్ తదితర గొప్ప సోవియట్ నాయకుల పేరు పలు అక్కడే వున్నాయి, రెడ్ స్క్వేర్‌లో అనసం చేయడం అంటే క్రెమ్లిన్‌గోడలో అధికులు భద్రపరచబడినంటే ఎక్కువ విలువనిచ్చి గౌరవించడం అవ్వడమే. ఇటీవల శ్రీ కొసిగిన్, శ్రీ సుస్లోవ్‌లకు ఇట్టి గౌరవమే లభించింది. స్టాలిన్ 1963 లో మరణించాడు. అయితే ఆయన అప్పుడు దేశాధ్యక్షులుకాదు. బ్రెజ్నేవ్ పార్టీనాయకుడుగాను, దేశాధ్యక్షులుగాను కూడా వున్న సమయంలో మృతిచెందారు. స్టాలిన్ శవాన్ని లెనిన్ శవంప్రక్కనే సమాధిలో వుంచారు, కాని ఆ పిదప ఇప్పటి స్థానానికి మార్చారు.

ఇతర కార్యాలయాలు ఫ్యాక్టరీలు, విద్యాలయాలు మామూలుగానే పని చేశాయి. సోమవారం ఐదు స్కూళ్ళలో తరగతులు జరగవు మిగిలిన సంస్థలలో అనసర సమయంలో మాత్రమే ఐదు నిముషాలు పనులు నిలిపివేస్తారు.

బ్రెజ్నేవ్‌కు నివాళిగా పార్టీలు, రైళ్ళు నౌకలు, బోట్లలో హారన్లు మూడునిముషాలపేపు మోగుతాయి. మాస్కో అంతటా రోడ్లపక్కన స్తంభాలపై జెండాలు ఎగురుతున్నాయి. కాని స్తంభాలపై భాగం నుంచి నల్లగుడ్డ వల్లని రిబ్బన్ వ్రేలాడుతున్నది. ప్రత్యేక భద్రత దర్శనం ఏమీ లేకుండా స్వల్ప జనసమీకరణలేదు.

మిలిషియా సభ్యులు కూడా బాలా తక్కువగానే కనిపించారు. పార్టీలలో వందలలో సంతాపసభలు జరుగుతూ ప్రకటించింది. వార్తాపత్రికలు బ్రెజ్నేవ్‌ను మనంగా కీర్తించాయి. "లెనిన్ తర్వాత కొనసాగించేవ్యక్తి దేశభక్తుడు వివరించాయి. శాంతికొనసాగిస్తూ సంతోషం విలసిల్లిన వ్యక్తి అంటూ పుటలలో కేంద్ర స్థానం ఇచ్చాయి. అయన భార్యా చిత్రాలను సన్నిహిత అంచులలో ప్రచురించాయి. కేంద్రసంఘం, ప్రెసిడియం, మంత్రి మండలి సందేశాలు కూడా ప్రచురించబడ్డాయి.

"ప్రావ్దా" సంపాదకీయం అజ్ఞాత పరిశీలన ముగింపు నివేదికలో సమితిలో రష్యాచేసిన ప్రతిపాదనను ప్రస్తావించింది.

409 మంది మృతులు

అహ్మదాబాదు, నవంబరు 12:

గుజరాతీలో తుఫాను ఎలితంగా మరణించిన వారి సంఖ్య 409 కి చేరుకున్నది.

కోర్కెల సాధనకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 12

ప్రభుత్వం ఇంతకుముందే అంగీకరించిన 25 కోర్కెలను సత్వరం సాధించుకునేందుకు తగు చర్యలప్పటికి తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు కార్మికుల సంఘాల సమాఖ్య కార్య వర్గం నిర్ణయించింది.

కార్యవర్గ సమావేశం గురువారం నాడు జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వసిబ్బందికి రాజ్యాంగం ప్రకారం గల సమ్మె స్వాతంత్ర్యం వంటి ప్రాథమిక హక్కులకు సంబంధించిన కోరికలు పునరుద్ఘాటించాలని ఈ సమావేశం తీర్మానించింది. కార్మిక సంఘం హక్కులు ఇవ్వాలని రాజ్యాంగం 311 (2) (సి) అధికరణం రద్దుచేయాలన్న కొనసాగ మండలిలో ప్రభుత్వోద్యోగులకు ప్రాతినిధ్యం వుండాలన్న, లిటిగేషన్ పాలన పంచి పంక్తి మించిన ప్రవర్తన నియమాలను రద్దుచేయాలన్న కోర్కెలగురించి ఈ సమావేశంలో చర్చించారు.

ఈ కోర్కెల గురించి మంత్రి మండలి ఉప సంఘంతోను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతోను గత డిసెంబరులో చర్చించడం జరిగింది. ఎనిమిదవ వేతనసవరణ మూర్చేటంలో చర్చ తమకంటాయనీ, మిగిలిన 3 కోర్కెల గురించి పరిశీలన జరుపుతామని హామీ ఇచ్చారని సమాఖ్య వారు తెలిపారు.

సమాఖ్య కార్యవర్గంలో ఆంధ్రప్రదేశ్ సచివాలయ సిబ్బంది ఆధ్యక్షుడు శ్రీ ఐ. జగదీశ్వర్ రావు ప్రధాన కార్యదర్శిగాను, ఆ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. సోమిరెడ్డి కార్యదర్శిగాను సమాఖ్యలో కొలువు చేయబడ్డారట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, నవంబరు 12.

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

నియోగం :

సమారి పాతవి	రు. 320.00
కొత్తవి	రు. 265.00
పొందారు పాతవి	రు. 315.00
కొత్తవి	రు. 265.00
హంస పాతవి	రు. 245.00
హంస కొత్తవి	రు. 235.00
జొన్నలు తెల్లవి	రు. 210.00
పచ్చవి	రు 140.00
మొక్క జొన్న	
లోకరి	రు. 135.00
రాగులు	రు. 115.00
వజ్జలు	రు. 120.00
పెసలు	రు. 280.00
ఉలవలు	రు. 170.00
గోధుమలు నస్సీ	రు. 310.00
కర్పూరి	రు. 300.00
ఆముదాలు	రు 275.00
నువ్వులు	రు. 650.00
మిర్చి మేలిరకం	రు. 875.00
దొడ్డువి	రు. 750.00
పసుపు కొమ్ములు	
పాలిషు	రు. 520.00
ఉల్లిపాయలు	రు. 100.00
ధనియాలు	రు. 500.00
చింతపండు	రు. 750.00
వెల్లుల్లి	
అవకాయకు రకం	రు. 310.00
విజయవాడ రకం	రు. 175.00

10 కిలోల మారుగాయల ధరలు:

పత్తిమంది	
బూడిదలు	రు. 10.00
బెండకాయలు	రు. 20.00
వంకాయలు	రు. 13.00
పచ్చిమిర్చి	రు. 9.00
మీరాలం మండి :	
బంగాళాదుంపలు	రు. 18.00
బూడిదలు	రు 12.00
బెండకాయలు	రు. 2 .00
వంకాయలు	రు. 15.00
పచ్చిమిర్చి	రు. 14.00
హిస్సాంగంజీ—	
బంగాళాదుంపలు	రు. 18.00
బూడిదలు	రు. 12.00
బెండకాయలు	రు. 16.00
వంకాయలు	రు. 12.00
పచ్చిమిర్చి	రు. 10.00

కళ్ళుమార్కెట్‌లో ధరలు :

పచ్చిఅరటిపళ్ళు డజన్	రు. 28.00
మోసంబి 100	రు. 50.00
ఆపిల్ 100	
రాయలీ దెలిషస్	రు. 190.00
రాయలీ సిమ్లా	రు. 130.00
గోల్డన్ సిమ్లా	రు.
ద్రాక్ష కిలో అనాబ్‌షాహి	రు. 5.00

కోడిగుడ్ల ధరలు

బొంబాయి హోల్‌సేల్ మార్కెట్ ధర :

మాటికి	రూ. 43.00
హైదరాబాదులో	రూ. 41.00

రైతులమండి కొనుగోలు ధర

	రూ. 39.00

పెండి, బంగారు ధరలు

బొంబాయి, నవంబరు 12:

పెండి ప్రారంభధర	రు. 2705.00
ముగింపు ధర	రు. 2710.00
పాండరు బంగారం ధర	రు. 1755.00
ముగింపు ధర	రు. 1760.00
22 కారట్ల బంగారం	రు. 1609.00
ముగింపు ధర	రు. 1613.00

రాష్ట్రంలో వచ్చేనెల తిరిగి మేనక పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 12:

నవంబర్ నెలలో మంచి అధ్యక్షురాలు శ్రీమతి మేనకా గాంధి డిసెంబర్ మొదటి వారంలో మరి రెండవ వారంలో రెండు పర్యాయాలు రాష్ట్రంలో పర్యటిస్తారు.

మంచి సత్యదూత శ్రీ జి. ప్రకాశ్ రావు శ్రీ కె. మృత్యుంజయ శుక్రవారం ఉదయం ఇక్కడ ఒక ప్రకటనలో ఈ విషయం తెలియ జేశారు.

శ్రీమతి మేనకా గాంధి డిసెంబరు మొదటి వారంలో మూడు రోజులు పర్యటిస్తారు. ఆమె పర్యటనలో హైదరాబాద్‌కు సమీపంలో నిర్మించబడిన మేడక్ నగర సందర్శనకు వెళతారు. ఆ రోజు రాత్రి కరీంనగర్ బస చేస్తారు. మరునాడు పెద్దపల్లి మీదుగా మహాదేవపూర్, ముంతిడి గోదావరి బహిరంగ సభలో ప్రసంగించి అదే రోజు రాత్రి మంచిర్యాలలో బస చేస్తారు. రెండవ రోజు చెన్నూరు, మంచిర్యాల్, ముదిమర్రి బెల్లంపల్లి, కాగజ్‌నగర్ బహిరంగ సభలో ప్రసంగించి అదేరోజు రాత్రికి బయలుదేరి వెళ్ళి తిరిగి ఉదయం విజయ డి పండి పేమూడ వీడియోజక వర్గంలో మంగుటూరు, విజయవాడలో బహిరంగ సభలలో ప్రసంగిస్తారు.

తిరిగి రెండవ వారము ఆఖరులో రాయలసీమలో పర్యటిస్తారు. అక్కడ వ్యాసంగాలలో తిరుపతిలో దర్శనం చేసుకుంటారు. తిరుపతి చిత్తూరు జిల్లాలో తిరుపతి పుంగనూరులను సందర్శించి తిరుపతిలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆమె అంధ్రప్రదేశ్ పర్యటనలో రాష్ట్ర పంజాయ్ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు శ్రీ రవీందర్ కుమార్ పాల్గొంటారు.

శ్రీమతి మేనకా గాంధి పర్యటనలో మన్నవ 6 నీట్ల విషయం ఒక సమస్య.

రష్యాకు రెడీమేడ్ దుస్తుల ఎగుమతి

న్యూఢిల్లీ, నవంబర్ 12:

1983 ఏప్రిల్ నెలలో మన దేశం రు. 4.5 కోట్ల విలువగల రెడీమేడ్ దుస్తులను ఎగుమతి చేస్తుంది.

ఇక్కడి జరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్య మేళాలో రష్యన్ పెవిలియన్‌లో ఇందుకు సంబంధించిన ఒప్పందంపై ఉభయదేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

సభలు - సమావేశాలు

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఉ. 9.30 కం. ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ గాంధీ మెడికల్ కాలేజ్ (ఆంధ్రప్రదేశ్ శాఖ) వార్షిక సమావేశాన్ని వైద్య, ఆరోగ్య శాఖామంత్రి శ్రీమతి సరోజిని పులారెడ్డి ప్రారంభిస్తారు. వైద్యశాఖ డైరెక్టరు డా. పి. ఎస్ ఆర్. కె. హరిబాబు శాస్త్రీయ సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టరు డా. పి. ఆర్. రెడ్డి సావనీర్‌ను విడుదల చేస్తారు.

* * *

రవీంద్ర భారతిలో సా. 6 గం. కు ఆంధ్రప్రదేశ్ బాలల విద్యాసంస్థ పన్నెండవది ద్వితీయ స్థానిక ఉత్సవం జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ కె. విజయ భాస్కర్‌రెడ్డి, రంగస్థల కళాకారులు శ్రీ అడుసుమల్లి వేంద్రశేఖర్, శ్రీ అబ్బూరి రామకృష్ణారావు పాల్గొని విస్తారు. మహావ్వ కళాతి కళంకరణ బహుమతి ప్రదర్శించబడతాయి.

* * *

ఇండియన్ నేషనల్ కిసాన్ అధ్యక్షుడు సా. 5 గం. కు త్యాగరాయ గానసభలో పాల్గొంటారు—సమావేశం కార్యక్రమం జరుగుతుంది.

బురద పొలంలా ఉన్న జనగామ వ్యవసాయ మార్కెటు

జనగామ, నవంబరు 12:

జనగామ వ్యవసాయ మార్కెటుకు దాదాపు 10 గ్రామాలనుండి రైతులు వ్యవసాయోత్పత్తులను తీసుకు వస్తుంటారు. అయితే మార్కెటు ఆవరణ అంతా ఎగుడు దిగుడులతో అధ్వాన్న స్థితిలో ఉండడం, సరియైన ప్లాట్‌ఫారాలు లేకపోవడంలో రైతులు తమ ఉత్పత్తులను నేలమీద రాసులుగా పోసి అమ్మే వ్యాపారస్తులు వేలం పాడేదాకా ఎదురు చూస్తుండాలి. వాన పడినట్లయితే లోతు యావత్తు బురద పొలంగా మారిపోతుంది. మార్కెటు యార్డులో వందల బెడద కూడా ఎక్కువగా ఉంది. ధర రానప్పుడు రైతులు తమ ఉత్పత్తులను తాత్కాలికంగా భద్రపరచుకొనే అవకాశాలు లేవు.

వ్యవసాయం మార్కెటుకు ప్రతిపత్తిగా ఆనేక లారీలు, వందలకొద్దీ ఎడ్లబళ్ళు వస్తుంటాయి. అయితే మార్కెటుకు వెళ్ళే రోడ్డు ఇరుకుగా ఉండడంవలన వాహనాలకు ఇబ్బంది ఇబ్బంది కలుగుతున్నది. కనీసం కార్యాలయం వంటి వసతి మార్కెటు కమిటికి రోడ్డును కలిపితే చాలా సౌకర్యంగా ఉంటుంది. అదేవిధంగా ఉమ్మడిగా ఉండుచుండే మార్కెటు యార్డును కలపడం, పాత గోదాములమండి మార్కెటు యార్డు అంబేద్కర్ సర్కిల్ మీదుగా రోడ్ వేయడం కూడా అవసరం. అయితే నిధుల కొరతవలన ఈ రోడ్లు నిర్మాణం సాధ్యంకాదు. అధికారవర్గం వంజాయిసీ నోటీసులు జారీ చేసింది.

ఈ నోటీసులు అందిన తరువాత మళ్ళీ ఢిల్లీ వెళ్ళారు.

ఇటలీ మంత్రివర్గం రాజీనామా

రోమ్, నవంబరు 12

ఆర్థిక నిధానాలపై వచ్చిన విభేదాల వలనంగా ఇటలీ ప్రధాని శ్రీ బెట్టినో క్రాక్సీ ఐదు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం రాజీనామా చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెల్పాయి.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

బగళముఖి సినిమా	- నోబుల్
ఈ చరిత్ర	
ఏ సిరాలో	- శ్రీకృష్ణ కళామందిర్
డైవర్ రాముడు	- మీరా
ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య	- శ్రీనివాసమహల్, కాచిగూడ
మేఘసందేశం	- దేవి 70 ఎం.టి.కె
పెళ్ళయిన కిలాడీ కిలాడీలు	- జగదీష్
జనని పోదాం	- అమర్
పట్టపగలు కాపురం	- జగతి
గడుసరి రేపు	- మీరా థియేటర్స్ కోఠి 70, శ్రీదేవి
పెళ్ళికి పిల్లలు	- పెరేడ్
ఏకలవ్య	- సాగర్
బావ మరదళ్ళు	- కీర్తి
ప్రేమ సింహాసనం	- శ్రీకృష్ణ టాకీస్
తరగని జీవితం	- సంగం, చిత్రాంజలి
మొండిఘటం	- పరమేశ్వరి - 35 పారడైజ్
ప్రేమకు సంకెళ్ళు	- సంధ్య 35, అలంకార్,
ఇల్లాలి కోరికలు	- సంధ్య 70, రాజేశ్వరి,
నా దేశం	- తారకరామ, అంజలి,
యుగంధరుడు	- మదిర్నన్ 70,
వసంత కోకిల	- వెంకటేశ్,
పట్టుదలగల పరిస్థితులు	- సుధాన్,
దేవత	- వసంత్
స్వయంవరం	- శాంతి,
కొత్తపెళ్ళి	- మదిర్నన్ 35,
సంపేర్ శంకర్	- వెంకటరమణ,

హిందీ:

జాన్	- తపరీ
మై ఇంతేకాంబూంగా	- నిత్య
మై అవుర్ మేరా హాథీ	- మినర్వా
స్టార్	- శామ్, సుధాన్
తమ్, శ్రీరమణ, గోకుల్, మంజూ, రాజా దిలీప్స్.	జస్టిస్
ఏక్ దూజే కేలియే	- ఎమర్,
దోస్తీ	- లత
హోరీ హోరీ	- మినిపాలెస్
అనేక	- ఆలోక్
అంగూర్	- స్కైలైన్
జేక్రమ	- పద్మావతి
ఏక్ దూజే ఏక్ గ్యారహ్	- ప్రకాష్
బంధార్	- అల్కా
పత్థర్ కే సనమ్	- యశోధర
కిస్కీ దోస్త్	- సుధా 35
ఏక్ పూల్ దో మాలా	- సవరంగ్
దీదార్ - ఎ - యార్	- రామకృష్ణ 70,
ప్రశాంతి, సుధాదీప్స్, అంబ.	
జాలీ	- విక్రాంతి
యాదోంకి బారాత్	- హరిహన్ 70
ప్రేమ్ రోగ్	- దిలీప్
సంబంధ్	- రామకృష్ణ - 35
శక్తి	- ప్రభాత్ 35, జగదీష్,
బికా	- సంతోష్ 70,
నసుక్ మహాలక్ష్మి	- మహేశ్వరి.

ఇంగ్లీషు :

ప్రైవేట్ బెంజామిన్	- అవెంజర్
హెర్ ఫీరోస్ బనానాస్	- సంగీత 70
కేవల్	- కోహినూర్
రెబెటా సోరీ	- సప్న
ఫ్రెడ్డీ	- పాలస్
డి గేట్ అవే	- స్కైలాగ్
టార్జెట్ గోల్డ్ సెవెన్	- లిబర్టీ
ది పెనలి కాన్‌పిరి	- అమరావతి 70
11 బ్లాక్ అప్	- రాయల్
ఎవరాలాంటి ఎక్స్‌పిరిస్	- శ్రీనివాస 35
వర్ యువర్ బ్రదర్	- ప్రభాత్ 70
ఏ లవ్ స్టోరీ	- కైట్ హౌస్
టెక్సాస్ డెటార్	- షహిన్ 35.
ఫిస్ట్ ఆఫ్ ఫరీ	- టివోలి

మలయాళం

రాగం తానం పల్లవి	- ప్రిన్సెలాండ్

ఉదయం సినిమాలు

తెలుగు :

ఇరుంబరదను రాజేశ్వరి (10.30)	
ఇంటింటి రామాయణం	- అ. వ 70
పరిరక్షణం	- అప్సర
ప్రతీకారం	- శ్రీలక్ష్మి టాకీస్
పేరాలపేరు	- రాజలక్ష్మి
ఇద్దరు అమ్మాయిలు	- జగంతి
అత్రాలరాముడు	- మీరా
శ్రీకృష్ణార్జున యుద్ధం	- సుధాన్
అడవిలో మీకు జోహార్లు	- సంధ్యారాణి
జగతిట్లిన బెబ్బులి	- సంధ్య 70
రాజేశ్వర్ 12.15	
గడుసు రేపు	వెంకట్యా పర్, సరోజా
జమీందార్	- శాంతి
బాబు	- వెంకటరమణ 70
బంగారు జాన	- కిల్పన
సంపేర్ శంకర్	- పారడైజ్ (10.15 AM)
ఈ చరిత్ర ఏమిరాలో	పరమేశ్వరి, ప్యారడైజ్ (12-00 PM)
దేవత	- ప్రశాంత
యువ్వనం కాపేసింది	- సంగం
మామ అల్లుళ్ళ పవాల్	- వెంకటేశ్
మా భూమి	- సుదర్శన్ 35
జయమాలిని	- దీపక్, చిత్రాంజలి
పిట్ట పాయిజాబా	- కారద, రాధిక ప్రతాప్
అర్జున తగ్గ అల్లుళ్ళు	- సుదర్శన్ 70
చిమిటుకున్న అమ్మాయిలు	- శ్రీనివాస 35
యుమకింకరుడు	- లత.
పట్టించవచ్చిన పరిస్థితులు	- అంజలి, విక్రాంతి
జగమేమాయ	- విద్యావతి

హిందీ:

బజార్	- సంతోష్
కర్తవ్యం	- కోహినూర్
జహ్రీలా	- షహిన్ 35
కర్జ	- సంగీత్
బాల సోనా	- మినిపాలెస్
బాబూ	- ఆవంత్
హిందూస్థాన్ కి గోద్ మే	- ఆలోక్
పికారి	- ప్రభాత్ 35
సాంప్ ఘటా	- ఎర్హిన్ 70
పోలీసుగారి	- షహిన్ 35
అర్మాన్	- గోకుల్
లక్ష్మి మేకర్	- కీర్తి
ఇనసాఫ్ కా తరాజు	- సవరంగ్
లూటీ మార్	- జస్టిస్
కిల్లర్	- మహేశ్వరి
బనిడ్ కియూన్	- ప్రభాత్ 70
కిలా	- శ్రీ
అపరాధి కౌన్	- సప్న 35.

ఇంగ్లీషు :

కవన్	- సంగీత్ (1.45)

తమిళం :

ఆనందరాగం	- లిబర్టి
స్వరం	- పాలస్
కిలు బం కిలు కిడంబం	- ఆన డీ
మోనగీతంగల్	- టివోలి. స్కైలాగ్

ఒరిస్సా ఇం. కాం. అసమ్మతి వర్గం వారికి పదవీచ్యుతి

భువనేశ్వర్, నవంబర్ 12:

ఒరిస్సా కాంగ్రెస్ (ఐ) లో అసమ్మతి వర్గానికి చెందిన శాసన సభ్యులు శ్రీ కిషోర్‌దాసీమ ప్రభుత్వ ప్రధాన సచేతక పదవినుండి, శ్రీమతి మహబూబ్ లలిని పి. ఎల్. పి.

DIRECTOR GENERAL OF SUPPLIES & DISPOSALS

WTB No 33/82

Sealed quotations on prescribed forms are invited at the respective offices on behalf of the purchaser named in the schedule to various tenders briefly mentioned below :

Code No	Due on	Material & Qty. Required	Tender (Rs.)
DGS & D. New Delhi			
218/315/83	15 11 82	High speed Refrigerated centrifuge—1 No.	25
103/021/82	16 11 82	Incubator Premature baby trolley-50 Nos	50
225/090/62	18 11 82	Curtain mosquite sulpher Khaki—30380 Nos	50
218/312/37	20 11 82	Transformer outdoor type/spares—26 Nos	50
103/075/82	23 11 82	Dental unit pedestal type—15 Nos	25
107/148/51	24 11 82	Oil Timol 'H'—24000 Kgs.	25
101/467/53	24 11 82	Soap Shaving—1,20,000 Nos	25
203/019/83	25 11 82	Thermal Analyzer system—5 Nos	125
106/032/24	26 11 82	40 Ton Mobile Track Diesel Hydraulic 1 No	125
105/068/P2	26 11 82	Steel bar round/mild steel black bar flat—14,579 Kgs.	25
206/058/11	27.11.82	Paper cutting machine—1 No.	25
107/167/51	1.12 82	Basic Chroms powder—1,13,000 Kgs	50
101/223/77	2.12 82	Battery Secondary Lead Acid—5636 Nos	50
101/252/76	2 12 82	Extractor ball race large—135 Nos	50
AMS/RC-0767	3 12.82	Bycycle Gents R/C	50
605,083/14	3 12 82	Bar Shearing machine 40mm—1 No	25
101/256/76	3.12 82	Gauge Tyre Pressure—24665 Nos	50
201/252/11	4.12 82	Transformer oil purification plant—4 Nos	25
217/008/26	4.12 82	Anticorrosive Paint of different type—14000	50
202/415/22	7 12.82	Light packing Deolwood of sizes—925 cu mtr	60
107/164/18	17 12 82	Spot Welding machine—3 Nos	25
106/035/P5	23 12 82	Oilom 100-300 000 LT	125
DS&D, Kanpur			
225/764/K4	17 11 82	Steel folding Cots—3,000 Nos	50
101/849/K3	20 11.82	Stove heating hose rubber—83,00 Nos	50
101/850/K3	27 11 82	Chest tool kit large—500 Nos	50
107/851/K3	30.11 82	Button Plastic of sizes—9200000 Nos	25
101/584/K5	30 11 82	Naphthalene—1,58,500 Kgs	50
107/852/K3	2 12.82	Charging Valve—1660 Nos	25
303/840/K3	7 12 82	Bolts M S. black hex head round of sizes—60689 Kgs	50

DGS&D, New Delhi (AMENDMENTS)	For	Reads
101/206/14	18.10.82	16.11.82
207/138/82	5 10.82	7.12.82

"On account of change in office timings during the period of the IXth Asian Games i.e. 22nd Nov. '82 to 2nd Dec. '82, both days inclusive, all tenders invited by the office of the DGS&D, New Delhi, which have been scheduled to be received by 10.00 AM and to be opened at 11.30 AM will be received up to 1.00 PM and opened at 2 30 PM on the respective dates specified in each tender enquiry. All the relevant tender enquiries stand amended hereby."

Detailed Tender Notices regarding the above are published in the Indian Trade Journal and are also on display at the following addresses from where the tender sets can be purchased for submitting qoutations :

1. Directorate General of Supplies & Disposals, Jeevan Tara Building, Parliament Street, New Delhi 110 001.
2. Director of Supplies & Disposals, 35 Haddows Road, Shastri Bhawan, Madras-600 006.
3. Director of Supplies & Disposals, Sapt Building, Graham Road, Ballard Estate, Bombay-400 038.
4. Director of Supplies (Textile) New C.G.O. Building, 5th Floor, New Marine Lines, Bombay 400 020.
5. Director of Supplies & Disposals, 7/29-B, Tilak Nagar, Kanpur-208 002.
6. Director of Supplies & Disposals, 6, Esplanade East, Calcutta-700 069

davp 82/362

దేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ

ప్రకటన

ప్రీ ఎగ్జామినేషన్, ట్రెయినింగ్ సెంటర్ ఫర్ ఆల్ ఇండియా సర్వీసెస్, మద్రాసు-600035

బి. ఏ. ఎస్., బి. ఎస్. ఎస్.మొదలైన పరీక్షలకు అభ్యర్థులకు శిక్షణనిచ్చే పై సంస్థలో ప్రవేశం కొరకు సెయ్యూ షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలు, వికలాంగులు, నోటిఫైడ్ కమ్యూనిటీస్, నొమాడిక్, సెమి నొమాడిక్ తెగలకు చెందిన అభ్యర్థులనుంచిని మరియు షెడ్యూల్డు కులములు లేదా షెడ్యూలు తెగలకు చెందకపోయినను అభ్యర్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు స్వీపర్లుగాను మరియు స్కావెంజర్లుగాను పనిచేస్తున్నట్లయితే అట్టి అభ్యర్థుల నుంచిని దరకాస్తులు కోరబడుతున్నవి. భోజన, వసతి మరియు ట్యూషన్ ఫీజులను ప్రభుత్వమే భరిస్తుంది. స్త్రీ అభ్యర్థినులకు కూడా మద్రాసు చేపాక్ నందలి ప్రెసిడెన్సీ కాలేజి స్త్రీల హాస్టలులో వసతి సౌకర్యం కల్పించబడును.

దరకాస్తులు స్వీకరణకు ఆఖరు తేది 20_11_1982

2. ఈ క్రింది అభ్యర్థులకు ప్రవేశము కల్పించబడును.

i) (ఎ) అర్హత, వైన్పు మరియు లా యందు రెండవ తరగతిలో డిగ్రీ లేదా పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ పొందినవారు.

(బి) సి. టి., బి. ఇ డి. ఎం. బి. బి. ఎస్. అగ్రికల్చర్‌లలో డిగ్రీ కలవారు ఈ కేంద్రములో ప్రవేశమునకు అర్హులు కారు.

(సి) రెండవ తరగతిలో డిగ్రీ లభించినవారు దరకాస్తు చేయునవసరములేదు.

ii) (ఎ) ఈకేంద్రములో ప్రవేశమునకు కనీస వయోపరిమితి 1 ఆగస్టు—1983 నాటికి 21 సంవత్సరములు.

(బి) 1 ఆగస్టు 1983 నాటికి 33 సంవత్సరముల వయసు ఎచ్చిన వారు దరకాస్తు చేయునవసరములేదు.

iii) (ఎ) తల్లిదండ్రుల పాలనరి ఆదాయం (తన ఆదాయంతో కలుపుకొని) రు. 12000 లకు మించరాదు.

(బి) వివాహము చేసుకుని తల్లిదండ్రులతో / సంరక్షకులతో కాకుండా విడిగా నివసిస్తూ, తనే కుటుంబ పెద్దగా వ్యవహరిస్తున్నవారు పై కేంద్రములో శిక్షణకు ప్రవేశమునకుగాను లాయిక్ సర్టిఫికేట్‌లో తల్లిదండ్రుల/సంరక్షకుల ఆదాయం చేర్చనవసరములేదు.

(సి) ఆదాయం లేకుండా వివాహితులైన/అవివాహితులై ఉండి, తల్లిదండ్రులు/సంరక్షకులపై ఆధారపడి ఉన్నవారు మాత్రం తల్లిదండ్రులు / సంరక్షకుల ఆదాయమునకు ఇన్‌కం సర్టిఫికేట్ యివ్వవలెను.

iv) గతించిన సంవత్సరాలలో ప్రీ ఎగ్జామినేషన్ ట్రయినింగ్ సెంటర్లు దేనియందయినను శిక్షణ పొంది ఉండరాదు.

v) అభ్యర్థి యొక్క తల్లిదండ్రులు తప్ప కుటుంబం నుంచి ఇద్దరికి మించకుండా దేశంలోని ఏ ప్రీ ఎగ్జామినేషన్ ట్రెయినింగ్ సెంటరులో దేనియందయినను శిక్షణ పొందలేదని సర్టిఫికేట్ దాఖలు చేయవలెను.

3. (ఎ) జి— నోటిఫైడ్ కమ్యూనిటీస్ నియోబుద్ధిస్ట్స్, నొమాడిక్ అండ్ సెమీ నొమాడిక్ కమ్యూనిటీస్‌కు చెందుతాలేని కులము. వీరి విషయములో గరిష్ట వయసు 28 సంవత్సరాలు.

(బి) షెడ్యూల్డు కులము లేదా షెడ్యూల్డు తెగకు చెందకపోయినను, అభ్యర్థి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు స్వీపర్లు లేదా స్కావెంజర్లుగా పనిచేస్తున్నట్లయితే అట్టి అభ్యర్థులు ఈ సెక్షన్‌కి ఒకరికి మాత్రమే ప్రవేశం ఇవ్వబడును. వీరి విషయములో గరిష్ట వయోపరిమితి 28 సంవత్సరాలు.

4. అడ్మిషను నిమిత్తము దరఖాస్తులు నిర్ణీతఫారములలో (వీనిని ప్రిన్సిపాల్), ప్రీ ఎగ్జామినేషన్ ట్రయినింగ్ సెంటర్, ఫర్ ఆల్ ఇండియా సర్వీసెస్ ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. మొ. నెం. 14, సిత్‌రోడ్, వెస్ట్ టి.ఇ.టి. నగర్, మద్రాసు—35 వారికి స్వంత అడ్రసువ్రాసి 1.00 పైసలస్టాంపులు అంటించిన కవరును పంపినపొందగలరు.)దరకాస్తు ఫారం కోసం అభ్యర్థనలో ఈ క్రింది వివరాలు ఇవ్వవలెను.

1. కమ్యూనిటీ— షె. కు./షె. తె. లేదా నియోబుద్ధిస్ట్ లేదా జి—నోటిఫైడ్ కమ్యూనిటీ లేదా నొమాడిక్ తెగలు లేదా సెమీనొమాడిక్ తెగలు మొ. వివరం.
2. ఉత్తీర్ణులైన డిగ్రీలు, పరీక్షలు, లభించిన తరగతి, సబ్జక్టులు
3. పుట్టిన తేది మరియు 1—8—1983 నాటికి వయసు.

డైరెక్టర్ ఆఫ్ అది ద్రవిడార్ & ట్రైబల్ వెల్ఫేర్

DIPR No. 66694/82/EP మద్రాసు—5

తప్పెవరది

మంథని, నవంబరు 12.

ఒక పెద్ద ఫ్యాక్టరీ పేరుతో నిన్న నగరానికి వచ్చి కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి కార్యాలయంలో వేచి ఉన్న వారిని ఇక్కడి నుండి తరలించారు. హైదరాబాదు నుండి శ్రీ సర్వజ్ఞ విద్యాపీఠం ఆంధ్రప్రాంతం కరీంనగర్ జిల్లాలో శ్రీ సర్వజ్ఞ కళాశాల ఎగిరంలో వి. శ్రీ సర్వజ్ఞ కళాశాల ఎగిరంలో ఏర్పాటుచేయబడి పెద్ద ఫ్యాక్టరీ పేరుతో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి కార్యాలయానికి పిలిపించి ఇప్పటికే 19 మంది నిరుద్యోగులను తరలించారు. ఆదివారం నవంబరు 4వ తేదీ ఉదయం హైదరాబాద్ ఇవ్వాలి.

టెలిగ్రాం ఇంత ఆలస్యంగా ఇవ్వడానికి కారణమేమిటని తపాలా అధికారులను తడిగా ఇక్కడి ప్రజలు పాఠశాల మూసి ఉన్నదనుకుని అడిగితే తెలిపారు. టెలిగ్రాం పైనకూడా ఇదే విషయం ప్రస్తావించారని ప్రధానాధ్యాయులు అన్నారు.

తాత్కాలికంగా తమ పాఠశాల పని చేస్తున్నదని ఇది కేవలం తపాలా ఉద్యోగుల నిర్లక్ష్యం మాత్రమేనని అయన అన్నారు. (హెచ్)

వరంగల్ భద్రకాళి ఆలయానికి సరైన రోడ్డు లేదు

వరంగల్, నవంబరు 12.

వరంగల్ జిల్లా కేంద్రంలో ఆలయాలలో కనీసపౌకర్యాలు కల్పించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

ఆలయానికి దారులు కొండపు దీపాలు, పిల్లలు కాయలు వేయించిన ఇవి పాడైనవి. సరియైన గుర్తించి వచ్చేటుకునే విధంగా లేదని, ఆలయానికి ముఖద్వారం కల్పించాలని, దుకుగావున్న ఆలయం రోడ్డు మీద కట్టేస్టేషన్‌లో బస్సులు ఆగుతాయి. ఇవి ఇవ్వాలి. ఇవి కాకుండా ఇక్కడి ప్రజలు ఆలయానికి వెళ్ళడానికి ఇక్కడ ఉన్నవారు ఇక్కడ ఉన్నవారు. ఇక్కడ ఉన్నవారు. ఇక్కడ ఉన్నవారు.

రోడ్డు ప్రమాదంలో పోలింగు ఏజెంటు మృతి

కొహిమా, నవంబరు 12:
బుధవారం సాయంత్రం మోకోక్చుంగ్ సమీపంలో ఒక వాహనం ప్రమాదానికి లోనై ఆరుగురు ప్రయాణంచేస్తున్న ఒక రాజకీయపార్టీ ఏజంటు మరణించాడు, మరో ముగ్గురు పోలింగు అధికారులు గాయపడ్డారని ఇటీవ రాష్ట్ర ఎన్నికల కార్యాలయానికి అందిన వార్తలు తెల్పుతున్నాయి.

కేంద్రం సూచనకు బెంగాల్ సమ్మతి

న్యూఢిల్లీ, నవంబరు 12:
జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం అమలు గురించి కేంద్రం మార్గదర్శకాలను అనుసరించడానికి పశ్చిమ బెంగాల్ అంగీకరించిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి కార్యదర్శి శ్రీ ఎ. కె. మజుందార్ విలేకరులకు చెప్పారు.
గ్రామాల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు సంవాయితీలద్వారా ఈ కేంద్ర పథకం అమలును కొనసాగిస్తామని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఇన్నాళ్ళుగా పట్టుబడుతున్నది. ఈ పట్టుదలని మార్చుకునేందుకు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

అండమాన్‌లో చీఫ్ కమిషనర్ పాలనకు స్వస్తి

పోర్ట్‌బ్లెయిర్, నవంబరు 12:
అండమాన్ నికోబార్ దీవులలో 1875 నుంచి సాగుతున్న చీఫ్ కమిషనర్ పాలనానాడ్డ నుంగళవారం బాడు ముగిసింది. అక్కడి చీఫ్ కమిషనర్ శ్రీ శంకర్‌లాల్ శర్మకు ద్వీపవాసులు మంగళవారంనాడు సాదరంగా వీడ్కోలు చెప్పారు.
అండమాన్ నికోబార్ దీవులకు లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితుడైన శ్రీ మనోహర్‌లాల్ శర్మా 12 తేదీన పదవీ స్వీకారం చేస్తారు.

దేశీయాంగసహాయమంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య జవహర్‌లాల్ నెహ్రూదశాబ్దిఉత్సవాలలో ప్రసంగిస్తున్నదృశ్యం. విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్, మంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ జి. లక్ష్మీనారాయణ ఈ చిత్రంలో వున్నారు.

20 అంశాల కార్యక్రమంపై ముఖ్యమంత్రికి నివేదిక సమర్పణ

హైదరాబాదు, నవంబరు 12.
రాష్ట్ర పరిపాలనా సంస్కరణల సంహుద్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు సంఘంలోని ఇతర సభ్యులతో సహా బుధవారం ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డికి తమకుకుని 20 అంశాల కార్యక్రమంపై ఆయనకు నివేదికను సమర్పించారు.

'జూపార్కు' లో పిల్లలకు ఉచిత ప్రవేశం

హైదరాబాదు, నవంబర్ 12:
బాలల దినోత్సవం సందర్భంగా ఈ నెల 14 వ నెహ్రూ జంతు ప్రదర్శనశాలలో 12 ఏండ్లలోపు వయసుగల పిల్లలకు ఉచిత ప్రవేశం లభిస్తుంది. పోయినవారం 15 వ తేదీన జూపార్కు తెరచి ఉంచుతారు. 16 వ తేదీన మూసివేయబడుతుంది.

ప్రతిపక్షాలతో మేనక కుమ్మక్కు: హనుమంతరావు నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబరు 12:
ఏటువంటి విధానాలు, సిద్ధాంతాలు లేకుండా కేవలం శ్రీమతి ఇందిరా గాంధిని అధికారం నుండి తొలగించడమే లక్ష్యంగా పెట్టుకొన్న ప్రతిపక్షాలతో శ్రీమతి మేనకా గాంధి కుమ్మక్కు అయ్యారని రాష్ట్రీయజనతా కాంగ్రెస్ అధ్యక్షులు, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి శ్రీ వి. హనుమంతరావు ఆరోపించారు.
సంజయ్ విచార్ మంచ్‌కు ఎట్టి ఆదర్శాలు కార్యక్రమాలు లేవని, స్వర్గీయ సంజయ్‌గాంధి పేరు వాడుకొని శ్రీమతి ఇందిరా గాంధిని దూషించడం ద్వారా రాజకీయాల్లోకి రావాలని శ్రీమతి మేనకా గాంధి మంచ్‌ను స్థాపించారని శ్రీ హనుమంతరావు విమర్శించారు.
శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని బలహీన పరచి, దేశంలో అల్లకల్లోలం రేపేందుకు సి. ఐ. ఎ. మద్దతు పొందుతున్న బలిస్తాన్ వాదుల నుండి కూడా శ్రీమతి మేనకా గాంధికి పుష్కలంగా అందదండలు లభిస్తున్నాయని మంత్రి శ్రీ హనుమంతరావు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.
శ్రీమతి ఇందిరా గాంధి మెదక్ జిల్లా ప్రజలకు చేసిన త్యాగాలను అమలుచేయ లేదని శ్రీమతి మేనక చేసిన ప్రకటనను ఆయన ఖండిస్తూ, దేశ ఆర్థిక పరిస్థితులు, అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గూర్చి ఏ మాత్రం అవగాహనలేకుండా శ్రీమతి మేనక ప్రవర్తిస్తే బారద జిల్లాకే మాత్రమే ఇటువంటి ప్రకటనలు చేశారని అయన అన్నారు.
గతంలో జనతాపార్టీగానీర్పడి చీలిపోయిన ప్రతిపక్షాలు శ్రీమతిఇందిరాగాంధిపై వ్యక్తిగత దుష్ప్రచారం పారంభించి అధికారంలోకి వచ్చేందుకు శ్రీమతి మేనకా గాంధిని కీలుబొమ్మగా వాడుకొంటున్నాయని మంత్రి విమర్శించారు.
తనను ప్రధాని ఇంటి నుండి వెళ్ళగొట్టారని శ్రీమతి మేనక చేస్తున్న ప్రచారంలో వసలేదని మంత్రి చెబుతూ బి. జె. పి, ఆర్. ఎస్. ఎస్, వంటి మతతత్వ శక్తుల ప్రేరణవల్ల శ్రీమతి మేనకనే ప్రధానికి దూరమయ్యారని శ్రీ హనుమంతరావు వివరించారు.

ఇదెక్కడి న్యాయం?

జనగామ, నవంబరు 12
భాషా ప్రాతిపదికపై 1956 లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినపుడు రాష్ట్రంలో కొంత మంది ఉపాధ్యాయులకు ప్రభుత్వం వారి వారి అర్హతలను బట్టి గెజిటెడ్ హోదాను కల్పించిన మని జ్ఞానం చేసింది. సుమారు రెండు వందల దరఖాస్తుల పాటు అనేక తర్జన భర్జనల తదుపరి జి. ఓ. యస్. నంబర్ 907 ను 16 నవంబర్ 1960 న జారీ చేసింది. ఈ ఉత్తర్వులో 291 మంది ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించడం జరిగింది.
ఈ ఉత్తర్వుతో ప్రమోషన్ పొందినవారిలో జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసు 31 మార్చి 1977న పదవీ విరమణచేసిన శ్రీ బి.ఆర్.కృష్ణ కూడా ఉన్నారు. ప్రమోషన్ సీనియారిటీ లిస్టులో ఆయన నంబరు 232.
ప్రభుత్వం జారీచేసిన జి.ఓ.ను అనుసరించి పాఠశాల విద్యా డైరెక్టర్ వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారికి జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకులకు శ్రీ బి. ఆర్. కృష్ణకు ప్రభుత్వం గెజిటెడ్ హోదాను 13 ఫిబ్రవరి 1967 నుండి ఇచ్చినదని ఆయినా ఆయన 31 మార్చి 1977న పదవీ విరమణ చేయడంవలన ఆయనకు ఏవిధమైన ఆర్థిక లాభం కలుగదని కేవలం పెన్షన్ మాత్రమే పనిచేస్తారని తెలియజేశారు. 1967లో ఈ ఉత్తర్వులు వచ్చిఉంటే తాను ఆ హోదాలో పని చేయగలిగి ఉండేవాడినని తాను పదవి విరమణ చేసిన 3 సంవత్సరాలకు ఉత్తర్వులు జారీ చేసి తాను పనిచేయలేదు కాబట్టి తనకు ఆర్థిక లాభాన్ని ఇవ్వనని అనడం ఆశ్చర్యకరంగా ఉందని శ్రీ కృష్ణ అన్నారు.
ఈ ఉత్తర్వులు రాష్ట్రమంతటా కాకుండా ప్రభుత్వానికే కాబట్టి తనకు బకాయిలు సత్వరం చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



చుట్టూ నీరు, ముళ్ళపొదలు: బోర్డులేని ఆఫీసు భారతదేశంలో ఇనే నేమో!

వానొస్తే ద్వీపంగా మారే విద్యాధికారి కార్యాలయం

ప్రొద్దుటూరు, నవంబరు 12
పేరెన్నికగన్న ప్రొద్దుటూరులో తాలూకా కార్యాలయము అవరణలో ఒకమూలనున్నదే విద్యాధికారి కార్యాలయం. ఈ కిలింగ్‌లో రెండు ఆఫీసు లున్నాయి. ఒకటి ఇన్‌స్పెక్టర్ కార్యాలయము. రెండవది "ఉపవిద్యాధికారి వారికార్యాలయం" ఎనిమిదడుగుల పొడవు. అంతే పెద్దగాల చిన్న రూము ఈ ఉపవిద్యాధికారి కార్యాలయం, అందులోనే, అధికారి, ఆయన సిబ్బంది ఇరుకూడి మూడుపాలు నీరు వాలు. ఒకచిన్న బెంచి విరిగిపోయిన కుర్చీ ఈఆఫీసు అని అర్థముకంటికు ఒకే ఒక చిన్న కిటికీ. ఈ కిటకం ఎప్పుడుకిటాలోకాని, వీనికి కిటెటుగానీ పొసగదు శాశ్వతగానీ బోర్డుగానీ లేవు.
ఉన్నసిబ్బందివలేత దాదు, ఆ ఫీసు ద్వీపమై నిరాశిలుతుంది. ఆఫీసుచుట్టూ మోకాటి లోతునీరు ఆ సీటిలో అందరంగా తేలి పడవలా తుంటుంది ఆఫీసు. అందులో పనిచేసే అధికారులు, ఇతర సిబ్బంది పడరానిపాట్లు పడి, ఆఫీసు మెట్లెక్కాలి, ఆఫీసులో ప్రవేశించాలి. పనిచేస్తున్నారు. వీరి అవస్థలన్నింటికి కాదు. మురికినీళ్ళలో మొకాళ్ళలోతులో నడిచి ఆఫీసు మెట్లెక్కాలి.
దేశములో ఎన్నో కార్యాలయాలు తమ వ్యవహారాన్ని మార్చుకున్నాయి గానీ ఈ ఉపవిద్యాధికారి కార్యాలయం మాత్రం మారక మొకాయించినట్టుంది. పాపం, ఆఫీసరు సిబ్బంది యేమిచేయలేని పరిస్థితులలో పని నిర్వహణలో అనేక కష్టాలకు గురౌతుతూనేవున్నారు. కనీసం, కరెంటు, ఆఫీసు చేరడానికి బాట వేయనే అందరికీ మంచిది. ఆఫీసుకు వెళ్ళేవారికి, అందులో పనిచేసే అధికారులకు సిబ్బందికి చాలా ఉపయోగంగా వుంటుంది. విద్యామంత్రి గారు వెంటనే దృష్టితీసుకొని దీనిని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.
(సం)

ప్రైవేటు బస్సు కాంట్రాక్టరు వత్తిడి: ఆర్టీసి బస్సు రద్దు

నల్గొండ, నవంబరు 12:
ఖమ్మం నుండి నల్గొండ జిల్లా హుజూర్ నగర్ తాలూకా జెర్రిపోతులగూడెం గ్రామానికి వెళ్ళేఆర్టీసి బస్సును అదేరూటులోతిరుగుతున్న ఒక ప్రైవేట్ బస్సు కాంట్రాక్టరు వత్తిడి వలన ఈ నెల 3వ తేదిమండి రద్దయిన సంగతిని తెలియచ్చింది. జెర్రిపోతుల గూడెం ప్రజలకోర్కెపై ఖమ్మం ఆర్టీసి బస్సు డిపో ఈ బస్సును నవంబరు 7వ తేదిన ప్రవేశపెట్టారు.
ఆర్టీసిబస్సుకు కోదాడ నుండి జెర్రిపోతుల గూడెంకు బస్సుచార్జి రూపాయి అరవయి పైసలుండగా ప్రవేటుబస్సుకు రెండు రూపాయలు. అలాగే జెర్రిపోతుల గూడెంనుండి ఆర్టీసిబస్సులో చిలకూరుకు దారి ఒకరూపాయిఉండగా, అదే ప్రైవేటు బస్సులో రు. 1. 70 పైసలు ఉన్నది. దీనితో ప్రైవేటు బస్సులో ప్రయాణికులు ఎవరూ ప్రయాణం చేయక పోవడంతో ఇందిరా కాంగ్రెస్ నాయకుడయిన ప్రైవేటు బస్సుకాంట్రాక్టరు శ్రీ చింతాదం దారెడ్డి ఆర్టీసి బస్సును రద్దు చేయించినట్లు తెలిసింది. ప్రజలు ఆర్టీసి బస్సును వద్దన్నారని, అందువల్ల రద్దుచేయాల్సి వచ్చిందని ఆర్టీసివారు ఈ బస్సు రద్దుకుకారణం చెప్పారు.
హి వ)



అనంతపురం జిల్లా నాయీబ్రాహ్మణ సంఘానికి శ్రీ కె. వి. గోవింద్ ఎన్నికయ్యారు.

జోగిపేటలో బీహార్ ప్రెస్‌బిల్లు వ్యతిరేక ప్రదర్శన

మెదక్, నవంబరు 12:
మెదక్ జిల్లా భారతీయ జనతా యువమోర్చా, ఆందోళన తాలూకా ఉ. కె. పి అధ్యక్షుడ్యాన బీహారు పత్రికా బిల్లుకు వ్యతిరేకంగా జోగిపేటలో పెద్ద ప్రదర్శన జరిగింది. అనంతరం గాంధి పార్కులో జరిగిన సభలో మోర్చా కోశాధికారి శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ, ఇం. కాం. అవినీతిని బహిర్గతంచేసూ ప్రకాశ్యామ్యాన్ని వరిరిసిస్తున్న పత్రికలకు బీహారు బిల్లు నలిక్కు వేస్తుందన్నారు. బిల్లు ఉపసంహరించే దాకా పోరాటం సాగించమని కార్యకర్తలను కోరారు.
బి. జె. పి అధ్యక్షుడు శ్రీ శేలం గౌడ్ జిల్లా యువమోర్చా కార్యదర్శి శ్రీ రాంరెడ్డి ప్రభాకర్ ప్రభృతులు ప్రసంగించారు. జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీ బి. పింబ్రదరావు అధ్యక్షత వహించారు.

కలకత్తాలో కాంగ్రెస్(ఎస్) ప్రదర్శన

కలకత్తా, నవంబరు 12:
ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు పోలీసులు పెడుతున్న మార్చ్‌ఫాస్టు కార్యకర్తలకు ఆశ్రయం ఇచ్చారని, అందుకు ఆయనను అరెస్టు చేయాలని కోరుతూ కాంగ్రెస్(ఎస్) ప్రదర్శకులు శ్రీ బసు గద్దె దొమ్మను తగుల పెట్టబోయినప్పుడు పోలీసులు వారితో కలవడి ఆ బొమ్మను లాక్కున్నారు.
ప్రదర్శకులు ముఖ్యమంత్రి ఇంటికి వెళ్ళకుండా పోలీసులు అడ్డుకున్నారు.
శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న వారిని పోలీసులు దారుణంగా లాఠీఛార్జి జరిపి గద్దె బొమ్మను లాక్కున్నట్టు పశ్చిమ బెంగాల్ పి. సి. సి, (ఎస్) ఆరోపించింది.
పల్లెలాంటాగ్ జిల్లాలో జరిగిన హింసాకాండపై న్యాయ విచారణ జరిపాలని కోరుతూ చౌరంఘీ రోడ్డుపై బైఠాయించి నందుకు కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యపక్షం చీఫ్ విప్ శ్రీ సుబ్రతా ముఖర్జీ నాయకత్వంలోని 400 మంది కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

అదిలాబాద్ ఫిల్మ్‌క్లబ్ వార్షికోత్సవం

అదిలాబాద్, నవంబరు 12:
అదిలాబాద్ ఆఫీసర్స్‌క్లబ్‌లో ఏర్పాటయిన ఫిల్మ్‌క్లబ్ వార్షికోత్సవ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఏ. కె. గోయల్, ఎస్. పి. శ్రీ జి. రహీం జిల్లా న్యాయమూర్తి శ్రీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రసంగించిన వారంతా హింస, వేర ప్రవృత్తి చూపించే చిత్రాల కన్నా మంచి ఆదర్శాలున్న చిత్రాలను నిర్మించడం అవసరమన్నారు ఫిల్మ్‌క్లబ్ కార్యదర్శి శ్రీ శేషమూర్తి వార్షిక నివేదికను చదివారు. స్థానిక పటరాజ కళావిలయం వారి ఆధ్వర్యంలో జరిపిన నృత్య ప్రదర్శన, సీతారామాంజం చిత్ర ప్రదర్శన జరిగాయి. (సం)

అదిలాబాద్‌లో కవి సమ్మేళనం

అదిలాబాద్, నవంబరు 12
ఆంధ్రప్రదేశ్ అవతరణ ఉత్సవాల సందర్భంగా జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కవితాసమ్మేళన కార్యక్రమం జరిగింది. శ్రీ వి. కర్మ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వి. రంగాచారి, అవధాని కుమార్, కృష్ణమూర్తి, నదాకవి, గంగయ్య, పరదాచారి, నారాయణ పాగిరి, శ్రీ రాములు ప్రభృతులు కవితాగానం చేశారు.
పౌర సరఫరాల అధికారి శ్రీ అంబరీష్, సుందరరాజు, జి. కృష్ణయ్య ప్రసంగించారు. పటరాజ కళాసంస్థ అధ్యక్షులు శ్రీ పూడిపూడి సత్యనారాయణ ప్రదర్శన, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యం. చిత్ర ప్రదర్శన జరిగాయి. (సం)

రాజన్నకవికిసన్మానం

కాదిపట్రి, నవంబరు 12
స్థానిక శ్రీ చింతల వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుపుకొని ఎన్నికలు చేసిన సాహిత్య పరిషత్ కవి శ్రీ రాజన్న సంగీతోపన్యాసం చేసి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. మునిసిపల్ కమీషనర్ శ్రీ కె. ఆంజనేయులు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ సి. రామ గోపాలు కవి వివిధ సభకు పరిచయం చేస్తూ "శ్రీ రాజన్న కవి రామరాజ భూషణునికి అంతేవాసి" అన్నారు. శ్రీ రాజన్న కవి ప్రసంగిస్తూ "భాగవతం బ్రహ్మస్వరూపం. భక్తి ప్రధానంగా అద్వైతతత్వాన్ని బోధిస్తుంది. అది భక్తుల కిస్తుంది. అందులో ప్రతి వ్యక్తి మానవ జీవితాలకు ఉజ్వల మణి దర్పణం" అని పోదాహరణంగా గానం చేస్తూ ప్రసంగించారు.
ధర్మకర్తల మండలి పక్షాన శ్రీ రాజన్న కవిని మండలి అధ్యక్షులు శ్రీ ఓడేటి రంగనాయకులు మాటపడారతో తన్మానించారు. శ్రీ సి. వి. కృష్ణమూర్తి వందనసమర్పణతో సభ సమాప్తమైంది.

బలహీనవర్గాల ఇళ్లకు రు. 3 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబరు 12:
రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో బలహీన వర్గాలవారికి ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 3.40 కోట్లు విడుదల చేసింది.
బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమాల కమీషనర్ శ్రీ కె. ఆర్. వెణుగోపాల్ మంగళవారం ఇక్కడ ఒక వ్రకటన చేస్తూ, ఇప్పుడు విడుదల చేసిన మొత్తంతో సహా ఫిబ్రవరి మాస సంవత్సరంలో గృహ నిర్మాణానికి ఇంతవరకు రు. 10.36 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.
జిల్లాలో ఈ కార్యక్రమాల అభివృద్ధిని బట్టి మరింత హెచ్చుగా నిధులను విడుదల చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. పాడ్డాపాటి రుణ రూపేణా రు. 1.09 కోట్లు ప్రభుత్వం తీసుకొని ఆ మొత్తాన్ని జిల్లా కలెక్టర్లకు విడుదల చేసిందని ఆయన వివరించారు.

జాతీయ మాంసం, కోళ్ళ పెంపకాభివృద్ధి సంస్థ

కర్నూలు, నవంబరు 12:
జాతీయ మాంసం, కోళ్ళ పెంపకం అభివృద్ధి సంస్థను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని ఆంధ్రప్రదేశ్ మాంసం, కోళ్ల పెంపక కేంద్రం అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి చెప్పారు.
జాతీయ సంస్థలో రాష్ట్ర సంస్థలన్నిటికీ సభ్యత్వం ఉంటుందని ఆయన చెప్పారు.

రెడ్‌టేపిజం కోరల్లో స్వాతంత్ర్య సమర యోధులు

జనగామ, నవంబరు 12:
జనగామ, చేర్యాల, కొడకండ్ల తాలూకాలకు చెందిన అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల దుఃస్థితులు ఇంకా పరిష్కారం కాకపోవడంవలన వారు ఇక్కట్లకు గురి అవుతున్నారని స్వాతంత్ర్య సమర యోధుల సంఘం కార్యదర్శి శ్రీ జి. మోహన రెడ్డి అన్నారు.
ప్రభుత్వంలో రెడ్‌టేపిజం వలన ఇవి అతిగతి లేకుండా పోయాయని, వాటిని పరిష్కరించి అర్హులందరికి సత్వరం పింఛను మంజూరు అయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మెదక్ భారతీయ జనతా యువ మోర్చా కార్యవర్గం

హైదరాబాదు, నవంబర్ 12:
మెదక్ జిల్లా భారతీయ జనతా యువమోర్చా కార్యవర్గానికి జిల్లా కార్యకర్తల సమావేశ నిర్ణయ ప్రకారము ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర భారతీయ జనతా యువమోర్చా శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి నియమించినట్లు ఒక ప్రకటన తెలిపింది.
అధ్యక్షులు:- శ్రీ పి. మల్లారెడ్డి. ఉపాధ్యక్షులు - శ్రీ ఎ. సత్యనారాయణ. శ్రీ ఎస్ డి సర్వింహులు. శ్రీ శివశంకర్, ప్రధాన కార్యదర్శి - శ్రీ వీరభద్రరావు, కార్యదర్శి - శ్రీ పై. రాంరెడ్డి. శ్రీ వి. రాంగోపాల్. శ్రీ ఎం. డి. షేక్ అబ్దుల్లా. 21 మందిని కార్యవర్గ సభ్యులుగా కూడా నియమించారు.

నేడు 100 వ రోజు
రోజూ 3 ఆటలు 2-30 6-00 9-00



శాంతి ఎ/సి — హైదరాబాదు — నైజాం: శ్రీ తాయికృష్ణ

నేడే చూడండి నేడే చూడండి

నేడు మరియు ఆదివారం
రోజూ 4 ఆటలు.
కోణార్క్ 70 ఎంఎం
ఎ/సి — దిల్‌సుఖ్‌నగర్
శ్రీ దేవి
ఎ/సి — చిలకలగూడ
ఉ. 11-45 2-45 6-30 9-30
మీరా డీలక్స్
ఎ/సి — కైరతాబాదు
ఉ. 11-00 2-15 6-00 9-00
సత్యం 70 ఎంఎం
ఎ/సి — అమీర్‌పేట
ఉ. 11-45 3-00 6-45 9-45
సంధ్య 35 ఎంఎం
ఎ/సి — హైదరాబాదు
రోజూ ఉ. 11-00 గంటలకు
సటరాడ్ 70 ఎంఎం
ఎ/సి — సికింద్రాబాదు
(రోజూ సాయం 11-15 గంటకు)
— నైజాం: త్రిభువన్ థియేటర్సు.

అడ్వాన్సు బుకింగ్: పై తరగతికి అన్ని థియేటర్ లోను ఒక గంట ముందుగా ఇవ్వబడును.

"భారతి" చదవండి

ప్రేక్షక లోకానికి విజ్ఞప్తి
రాజలక్ష్మి కంబైన్స్
'ఇల్లంతా సందడి'
చిత్రం అనివార్య పరిస్థితులలో 12-11-82 న విడుదల కాలేదు. ప్రేక్షకులకు కలిగిన ఈ అసౌఖర్యానికి చింతిస్తూ ఈ చిత్రం తిరిగి శేడీ 14-11-82 నఉదయం ఆటతో విడుదలవుతుందని ప్రకటిస్తున్నాము.
వంశీకృష్ణ ఫిలింస్, విజయవాడ-3.

నందమూరి సందేశమే 'నాదేశం'



నిర్మాతలు: మద్ది వెంకటరత్నం, కె. దేవీవరప్రసాద్
దర్శకత్వం: కె. బాలయ్య
సంగీతం: కె. చక్రవర్తి
పర్యవేక్షణ: పి. సి. నారాయణ
నాదేశం
విజయవాడ
మైసూరు కనకప్రసాద్, కె. వరప్రసాద్



Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.